# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 176 | మంగళవారం 24-06-2025 | పేజీలు : 12 | వెల-3




# యువత లేని పోరు

**వారి స్థానంలో వృద్ధ మహిళలు, గృహిణులను తరలించిన వైనం**

**అభాసుపాలైన వైసీపీ నిరసన**

**విశాఖలో 200 ఇచ్చి తరలించిన వైసీపీ ముఖ్య నాయకులు**

'యువత పోరు' పేరుతో సోమవారం వైసీపీ చేపట్టిన నిరసన అభాసుపాలైంది. యువత నుంచి ఎలాంటి స్పందనా లభించలేదు. దీంతో వ ృద్ధులను, గ ృహిణులను తీసుకువచ్చి నిరసనను తూతూ మంత్రంగా చేపట్టారు. అది కూడా రాష్ట్ర వ్యాప్తంగా జోరుగా సాగుతుందని పార్టీ అధినేత జగన్ చెప్పినా.. కేవలం ఐదు జిల్లాల్లో మాత్రమే నామమాత్రంగా నిర్వహించారు. 'వచ్చామా.. వెళ్లామా..' అన్నట్టుగా వ్యవహరించారు.



# 'తల్లికి వందనం'.. అంద'కొండా'!

**లేని భూములు రికార్డుల్లో నమోదు**

**వైసీపీ హయాంలో రీసర్వే తెచ్చిన తంటా**

**నవరరామకృష్ణాపురంలో**

**గిరిజనులకు వర్తించని పథకం**

**కొండ స్థలాన్ని చూపి.. అనర్హత వేటు**



# గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుతో ఎవరికీ నష్టం లేదు

**ఏపీలో కూటమి పాలనకు ఏడాది పూర్తి**

**సుపరిపాలనలో తొలి అడుగు పేరిట కార్యక్రమం**

**ప్రసంగించిన సీఎం చంద్రబాబు**

కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా సోమవారం అమరావతి సచివాలయం సమీపంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 'సుపరిపాలన తొలిఅడుగు' కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరం చెబుతున్న బనకచర్ల ప్రాజెక్టు ప్రస్తావన తెచ్చారు. ఈ ప్రాజెక్టుతో ఎవరికీ ఇబ్బంది లేదని అన్నారు. "గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుతో తెలంగాణకు ఇబ్బంది ఉండదు. తెలుగు రాష్ట్రాలు బాగుపడాలంటే గోదావరి నీళ్లను రెండు రాష్ట్రాలు వాడుకోవాలి. 3000 టీఎంసీలు నీళ్లు వ ృథాగా సముద్రంలోకి పోతున్నాయి. ఇందులో కొంత మొత్తం వాడుకున్నా... తెలుగు రాష్ట్రాలకు ఉపయోగకరంగా ఉంటుంది" అని స్పష్టం చేశారు.ఇక, రాష్ట్రంలో నిజమైన అభివ ృద్ధి రాజకీయ పాలన (పొలిటికల్ గవర్నెన్స్)తోనే సాధ్యమవుతుందని చంద్రబాబు స్పష్టం చేశారు. ఇందుకోసం అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో, ఒక కుటుంబంలా కలిసి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# మీసేవ లో ఈ-స్టాంపుల కుంభకోణం

**కళ్యాణదుర్గం వేదికగా నకిలీ స్టాంపుల విక్రయం**

**రూ.4 కోట్ల నుంచి రూ. 5 కోట్ల వరకూ స్కాం?**

**మీసేవ నిర్వాహకుడు ఎర్రప్ప సూత్రధారి**

**రూ.100 విలువైన స్టాంపులు రూ.లక్షకు విక్రయం**

**ఎస్ఆర్‌సీ ఇన్‌ఫ్రా కంపెనీ ఆడిట్‌తో వెలుగులోకి..**





# ఏరో స్పేస్ డిఫెన్స్‌లో లక్ష కోట్ల పెట్టుబడులే లక్ష్యం

# ‘తల్లికి వందనం’.. అంద‘కొండా’!

పలాస మండలం శివారున ఉన్న గిరిజన గ్రామం సవరరామక ృషా?పురం విద్యార్థుల తల్లులందరిదీ ఇదే పరిస్థితి. గ్రామంలో మొత్తం 10మంది విద్యార్థులు పెదంచల పాఠశాలలో చదువుతుండగా, అందులో కేవలం ముగ్గురు విద్యార్థుల తల్లిదండ్రులకు మాత్రమే తల్లికి వందనం పథకం నిధులు జమయ్యాయి. మిగిలినవారందరికీ భూములు ఎక్కువగా ఉన్నాయని సాకు చూపిస్తూ పథకానికి అనర్హత వేటు వేశారు. వాస్తవానికి ఇక్కడున్న గిరిజన ప్రజలందరికీ కలిపి 50 ఎకరాలు కూడా లేకపోగా, ఒకొక్కరికీ 10 నుంచి 75 ఎకరాల భూమి ఉన్నట్లు రికార్డుల్లో చూపిస్తూ అనర్హత వేటు వేయడం సర్వత్రా ఆందోళన కలిగిస్తోంది. తాము నిరక్షరాస్యులమని, తమకు అధికంగా భూములు ఉన్నట్టు రికార్డుల్లో చూపడం అన్యాయమని గిరిజనులు వాపోతున్నారు. అసలు తల్లికి వందనం పథకం వర్తిస్తుందో? లేదోనని కలవరపడుతున్నారు.

**వైసీపీ పాలనలో సర్వే తెచ్చిన ముప్పు** సవరరామక ృషా?పురం గ్రామం మొత్తం సర్వేనెంబరు 527లో ఉన్న గుంపంకొండ దిగువన ఉంది. 207 ఎకరాల్లో విస్తరించిన ఈ కొండపై 25 ఏళ్ల కిందట ఇక్కడ నివాసం ఉంటున్న గిరిజనుల జీవనభ ృతికి అప్పటి ఐటీడీఏ అధికారులు 37 ఎకరాలకు సంబంధించి పట్టాలు అందించారు. అందులో పోడు వ్యవసాయం, వర్షాకాలంలో జొన్నలు, చోళ్లు వేసుకొని బతుకుతుంటారు. పల్లం భూములు నామమాత్రంగా ఉండడంతో వాటిలో వరి పండిస్తు వారి అవసరాలకు మాత్రమే వినియోగించుకొని జీవిస్తున్నారు. వైసీపీ పాలనలో (2020 సెప్టెంబరులో) సాధికార సర్వే నిర్వహించారు. వైసీపీ ప్రభుత్వం దీన్ని అప్పట్లో ప్రయోగాత్మకంగా నిర్వహించినా అనేక తప్పులు దొర్లాయి. ఇప్పటికీ అనేక గ్రామాల్లో ఇటువంటి సర్వేల వల్ల రైతులు చిక్కులు ఎదుర్కొంటున్న పరిస్థితి ఉంది. ఈ క్రమంలో సవరరామక ృషా?పురంలో సర్వే నిర్వహించినప్పుడు గుంపంకొండ విస్తీర?ం మొత్తం గ్రామంలో కలబోసి వారికి ఇచ్చినట్లు రికార్డుల్లో నమోదు చేశారు. దీనిపై గిరిజనుల్లో అవగాహన లేకపోవడంతో తమ భూములు మాత్రమే రికార్డుల్లో ఉన్నాయని, అవి కూడా బంజరు భూములు కావడంతో ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదని వారంతా భావించారు. చివరకు తల్లికివందనం పథకం అమలులోకి వచ్చింది. వారి వివరాల ప్రకారం స్థానిక సచివాలయ సిబ్బంది రికార్డులు పంపించారు. తీరా అందులో లేని భూముల రికార్డులు గిరిజనుల పేర్లతో నమోదు కావడంతో మొత్తం పథకానికే అనర్హతగా జాబితాలో కారణం చూపారు. విషయం తెలుసుకొని గిరిజన మహిళలంతా స్థానిక పెదంచల సచివాలయానికి వెళ్లినా ఫలితం లేకపోయింది. దీంతో వారంతా తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత వైసీపీ హయాంలో అమ్మవడి పథకం వచ్చినప్పుడు ఇవేవీ తమకు అడ్డురాలేదని పేర్కొంటున్నారు. సంక్షేమ పథకం అమలులో గిరిజనులపై ఎందుకంత కక్షసాధింపో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తల్లికి వందనం పథకం వర్తింపజేసేలా తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు. ఈ వ్యవహారంపై సచివాలయం వేలోరే అధికారి షేక్‌తాజ్ వద్ద ప్రస్తావించగా.. ‘సర్వే ఏ విధంగా చేశారో మేము పరిశీలించలేదు. రికార్డుల్లో అధిక భూములు ఉన్న కారణంగా సవరరామక ృషా?పురంలోని గిరిజనులు తల్లికి వందనం పథకానికి దూరమయ్యారు. దీనిపై మేము గ్రీవెన్స్‌లో నమోదు చేశాం. ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామ’ని తెలిపారు.

# యువత లేని పోరు

వైసీపీ యువజన విభాగం, సోషల్ మీడియా టీమ్ ఎంత ప్రయత్నించినా ‘యువత పోరు’కు ఏమాత్రం స్పందన కనిపించలేదు. వైసీపీ పాలనలో చోటు చేసుకున్న అక్రమాలపై విజిలెన్స్ విభాగం దర్యాప్తులు, స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్(సిట్) దర్యాప్తులతో ముఖ్యనేతలు ఒక్కొక్కరుగా జైలు పాలవుతున్నారు. ఇదే సందరరేలో వైసీపీ అధ్యక్షుడు జగన్ రెంటపాళ్ల పర్యటనలో కాన్వాయ్ కింద పడి సింగయ్య మ ృతి చెందిన ఘటన నేపథ్యంలో వాటిని ప్రజల ద ృష్టి నుంచి మళ్లించేందుకు జగన్ యువత పోరుకు శ్రీకారం చుట్టారు. విశాఖ, గుంటూరు, కర్నూలు, కడప జిల్లాల్లోని నేతలకు టార్గెట్ విధించారు. తాడేపల్లిలోని జగన్ నివాసం నుంచే రాష్ట్ర వ్యాప్తంగా ప్లకార్డులు కూడా పంపిణీ అయ్యాయి. అయితే.. ‘రప్పా-రప్పా’ ప్రభావంతో.. యువత పోరులో పాల్గొన్న నేతలు, కార్యకర్తులు ప్లకార్డులు, పోస్టర్లను పట్టుకునేందుకు జంకారు. కూటమి ప్రభుత్వం ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని ప్రకటించినందున తొలి ఏడాదిలో 4 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాల్సి ఉందంటూ వైసీపీ నేతలు మీడియా ముందు మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా బట్టీపట్టినట్లుగా.. ఒకే డైలాగ్‌ను నేతలంతా మాట్లాడటంతో ఇదంతా తాడేపల్లి నుంచి వచ్చిన స్క్రిప్ట్‌గా అర్థమైంది. మొత్తానికి.. సోమవారం నాటి వైసీపీ యువత పోరులో నిరుద్యోగులు కంటే.. వ ృద్ధులు, గ ృహిణులే ఎక్కువగా కనిపించారు.

# మీసేవ లో ఈ-స్టాంపుల కుంభకోణం

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో నకిలీ ఈ-స్టాంపుల కుంభకోణం వెలుగులోకి వచ్చింది. మీ సేవ కేంద్రం నిర్వాహకుడు పలు కంపెనీలకు నకిలీ స్టాంపులు విక్రయించి, రూ.కోట్లు కొల్లగొట్టినట్లు సమాచారం. ఈ ఘటనపై ప్రముఖ నిర్మాణ సంస్థ ఎస్ఆర్‌సీ ఇన్‌ఫ్రా ప్రతినిధులు అనంతపురం టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో వారు నిందితులను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. కళ్యాణదుర్గం మండలం బోరంపల్లికి చెందిన బోయ ఎర్రప్ప అలియాస్ మీ సేవ బాబు తన భార్య కట్ట భార్గవి పేరిట తహసీల్దారు కార్యాలయం వద్ద మీ సేవ కేంద్రం నడుపుతున్నాడు. ఇక్కడే ఈ-స్టాంపులను విక్రయిస్తుంటారు. ఈ క్రమంలో నకిలీ స్టాంప్‌లు స ృష్టించి, విక్రయించడం మొదలు పెట్టారు. రూ.100 విలువ గల స్టాంపులను సైతం రూ.లక్ష విలువైనవిగా చూపించి విక్రయించి సొమ్ము చేసుకున్నారు. ఎస్ఆర్‌సీ ఇన్‌ఫ్రా డెవలప్పర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి నకిలీ స్టాంపులను భారీగా విక్రయించారు. ఆ సంస్థ అంతర్గత ఆడిట్‌లో ఎర్రప్ప అలియాస్ మీసేవ బాబు ఇచ్చిన నకిలీ స్టాంపులను గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. టూటౌన్ పోలీసులు నిందితులు ఎర్రప్ప, ఆయన భార్య భార్గవి, మరో వ్యక్తిని ఆదివారం రాత్రే అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం. మొత్తంగా రూ.4 కోట్ల నుంచి రూ.5 కోట్ల వరకూ స్కాం చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి. కాగా, నిందితులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎస్ఆర్‌సీ ఇన్‌ఫ్రా ప్రతినిధి గుంటూరు సతీషబాబు సోమవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.

# గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుతో ఎవరికీ నష్టం లేదు

యోగా దినోత్సవ సూర్తితో ఆరోగ్యకరమైన, సంపన్నమైన, సంతోషకరమైన ఆంధ్రప్రదేశ్‌ను నిర్మిద్దామని, 2029, 2047 సంవత్సరాలను ఉమ్మడి లక్ష్యాలుగా నిర్దేశించుకోవాలని సూచించారు.

**ఏడాది పాలన - ప్రజల ఆకాంక్షలే లక్ష్యం** ప్రజలు తమపై ఉంచిన నమ్మకంతోనే కూటమి ప్రభుత్వం 94 శాతం స్ట్రైక్ రేట్‌తో విజయం సాధించిందని చంద్రబాబు అన్నారు. వారి ఆకాంక్షలను నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వం, ప్రజాప్రతినిధులపై ఉందని గుర్తుచేశారు. “డబుల్ ఇంజిన్ సర్కార్ ఉంటే అభివ ృద్ధి ఎలా ఉంటుందో చేసి చూపిస్తున్నాం. కేంద్రం సహకారం లేకుంటే ఊపిరి కూడా పీల్చుకోలేని పరిస్థితి ఉండేది. విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని కాపాడుతామని, పునర్నిర్మిస్తామని ఎన్నికల ముందు ప్రజలకు మాటిచ్చాం. ఏడాదిలోనే అన్నీ చేశామని మేం చెప్పడం లేదు. కానీ ఊహించిన దానికంటే ఎక్కువే చేశాం” అని ముఖ్యమంత్రి వివరించారు. తాను క్లిష్టమైన సమయంలో నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టానని, గతంలో 1995, 2014లలో కూడా ఆర్థిక సవాళ్లను అధిగమించి రాష్ట్రాన్ని అభివ ృద్ధి పథంలో నడిపించానని గుర్తు చేశారు.

**గత పాలనపై విమర్శలు - రాష్ట్ర పునర్నిర్మాణం** గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అన్ని విధాలా నష్టపోయిందని ముఖ్యమంత్రి విమర్శించారు. “గత ప్రభుత్వం చేసిన విధ్వంసం వల్ల రాష్ట్రం నుంచి పెట్టుబడిదారులు వెళ్లిపోయారు. పారిశ్రామికవేత్తల్లో నమ్మకం పోయింది. యువతకు ఉద్యోగాలు లేకుండా చేశారు. శాంతిభద్రతలు దెబ్బతీశారు. మూడు రాజధానులంటూ ఐదేళ్లు మూడు ముక్కలాట ఆడారు” అని దుయ్యబట్టారు. పోలవరం ప్రాజెక్టు విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించి డయాఫ్రం వాల్ కొట్టుకుపోయేలా చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో పాలన ఉందా అనే అనుమానం కలిగించారని, రూ.10 లక్షల కోట్ల అప్పులు చేశారని అన్నారు. సంపద స ృష్టించకుండా అప్పులు తెచ్చి సంక్షేమం అమలు చేస్తామంటే ఎలా సాధ్యమని ప్రశ్నించారు.

**సంక్షేమం, అభివ ృద్ధికి సమ ప్రాధాన్యం** సంక్షేమం, సాధికారత, పెట్టుబడుల సాధన, సంపద స ృష్టి, ఆదాయం పెంచడం అనే నాలుగింటినీ సమానంగా తీసుకెళ్తేనే ఆర్థిక వ్యవస్థ మనుగడ సాధిస్తుందని చంద్రబాబు స్పష్టం చేశారు. అధికారంలోకి రాగానే నాలుగు కీలక హామీలపై సంతకాలు చేశామని, 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకున్నామని తెలిపారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేసి, యాంటీ ల్యాండ్ గ్రాబింగ్ చట్టాన్ని తెచ్చామన్నారు. పెన్షన్లు దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా అందిస్తున్నామని, గత ప్రభుత్వం మూసేసిన అన్నక్యాంటీన్లను తిరిగి ప్రారంభించామని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ఆగస్టు 15 నుంచి అమలు చేస్తామని ప్రకటించారు.

**పెట్టుబడుల ఆకర్షణ - ఉపాధి కల్పన** రాష్ట్ర సమగ్రాభివ ృద్ధికి పెట్టుబడులు కీలకమని, వెనుకబడిన నియోజకవర్గాల్లో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తే మరిన్ని ప్రోత్సాహకాలు అందిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. “ఇప్పటి వరకు రూ. 9.34 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదుర్చుకున్నాం, దీని ద్వారా 8.50 లక్షల మందికి ఉపాధి లభిస్తుంది. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నాం. 33 పెట్టుబడి పాలసీలు తీసుకొచ్చిన ఏకైక ప్రభుత్వం మనదే” అని వివరించారు. విజయవాడ, విశాఖపట్నంలో మెట్రో నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపిందని, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా పయనిస్తున్నామని అన్నారు.

**విజన్ 2047 దిశగా పదేళ్ల ప్రణాళిక** 2047 నాటికి రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలపడమే లక్ష్యమని చంద్రబాబు ఉద్ఘాటించారు. “విజన్ 2020ని నిజం చేశాం, ఇప్పుడు విజన్ 2047 లక్ష్యంతో పనిచేస్తున్నాం. దీనికోసం పది సూత్రాలను రూపొందించుకున్నాం. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఎలాంటి లోటు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించడమే మా ధ్యేయం” అని తెలిపారు. వచ్చే నాలుగేళ్లలో అందరికీ ఇళ్లు కట్టిస్తామని, జల్ జీవన్ మిషన్ పథకాన్ని సమర్థంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఐఏఎస్ అధికారులు ‘బంగారు కుటుంబాల’ను దత్తత తీసుకుని వారి ఉన్నతికి క ృషి చేయాలని, 15 శాతం వ ృద్ధి రేటు సాధించాలని నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# శ్రీపెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణం.

## స్లాబ్ సెంట్రింగ్ కు పూర్తి సహకారం.



**కేసముద్రం, జూన్ 23(పల్లె వెలుగు ):** కల్వల గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి గ్రానికి చెందిన లింగాల వెంకన్న-రామ నర్సమ్మ దంపతులు, వారి కుమారులు కలిసి రూ.20 వేల 116 లను అందజేశారు. అంతేకాకుండా గుడి నిర్మాణంలో పోసే స్లాబ్ కు సెంట్రింగ్ సహకారాన్ని కూడా అందిస్తామని తెలిపినందుకు మత్స్య కార్మిక సహకార సంఘం కల్వల గ్రామ అధ్యక్షుడు లింగాల పిచ్చయ్య హర్షం వ్యక్తం చేస్తూ ముదిరాజ్ సంఘం, శ్రీపెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణ కమిటీ తరపున అభినందించారు. లింగాల వెంకన్న-రామ నర్సమ్మ ల కుటుంబానికి పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ఉండాలని, అందరి సహాయ సహకారాలతో సకాలంలో శ్రీ పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. కల్వల గ్రామంలో ముదిరాజ్ సంఘం వారు శ్రీ పెద్దమ్మ తల్లి వంటల సందరరేగా పెద్దమ్మ తల్లికి పూజలు నిర్వహించి పండుగ నిర్వహించారు. ఇందులో భాగంగా మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు లింగాల పిచ్చయ్య, కార్యదర్శి అన్నెబోయిన శ్రీను, దేగల యాదగిరి, ప్రశాంత్, అరిపెల్లి యాకన్న, గూబ మల్లయ్య, లింగాల వెంకన్న, జగదీష్, మహేష్, సంతు, గొడుగు రాజు, శేఖర్, ఉమేష్ తదితర కుల సభ్యులు పాల్గొన్నారు.

# ఏరో స్పేస్ డిఫెన్స్‌లో లక్ష కోట్ల పెట్టుబడులే లక్ష్యం

**విశాఖ-శ్రీకాకుళంలో నావల్ క్లస్టర్**
**జగ్గయ్యపేట-దొనకొండలో మిస్సైల్**
**రాష్ట్రంలో డీఆర్‌డీవో ఎక్స్‌లెన్స్ సెంటర్**
**మడకశిరకు భారత్ ఫోర్జ్, బీఎండబ్ల్యూ**
**2025-30 పాలసీ సమీక్షలో**
**చంద్రబాబు**

రానున్న ఐదేళ్లలో ఎరో స్పేస్, డిఫెన్స్ రంగాల్లో రూ.లక్ష కోట్ల పెట్టుబడులు ఆకరించడమే లక్షమని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈ మేరకు అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో డీఆర్‌డీవో ఎక్స్‌లెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. మడకశిర నియోజకవర్గంలో భారత్ ఫోర్జ్, బీఎండబ్ల్యూ సంస్థలు త్వరలోనే శంకుస్థాపన చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు అధికారులు వెల్లడించడంపై సంతోషం వ్యక్తం చేశారు. సచివాలయంలో సోమవారర మంత్రులు టీజీ భరత్, కొండపల్లి శ్రీనివాసతో కలసి 2025-30 ఎరోస్పేస్, డిఫెన్స్ రంగ పాలసీపై అధికారులతో సీఎం సమీక్షించారు. రక్షణ, అంతరిక్ష రంగంలో భారీగా పెట్టుబడులు ఆకర్షించేలా ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ పాలసీ ఉండాలని సీఎం తెలిపారు. కొత్త పాలసీ ద్వారా రానున్న ఐదేళ్లలో రూ.50 వేల కోట్ల నుంచి రూ.లక్ష కోట్ల పెట్టుబడులు సాధించాలని దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు 4.0 పాలసీ ఉండాలని చెప్పారు. రక్షణ, ఏరోస్పేస్ రంగంలో నూతన సాంకేతికతతో కూడిన ఆవిష్కరణలకు రాష్ట్రాన్ని కేంద్రంగా మార్చేలా 4.0 ఏరోస్పేస్, డిఫెన్స్ పాలసీ ఉండాలని అధికారులకు సూచించారు. ‘ఆపరేషన్ సిందూర్’లో దేశం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి విజయం సాధించిందని అధికారులకు సీఎం వివరించారు. ఈ తరహా సాంకేతికతను రక్షణ రంగంలో వాడుకోవడంతో పాటు.. వాణిజ్యస్థాయిలో ఉత్పత్తి చేసి, దైనందిన జీవితంలోనూ ఉపయోగించేలా పరిశోధనలతో కూడిన పెట్టుబడులను రక్షణ, భద్రతా రంగంలో వచ్చేలా క ృషి చేయాలన్నారు.

**పెట్టుబడులు తెచ్చేవి అవే!** దేశ రక్షణ, అంతర్గత భద్రతా రంగాల్లో భవిష్యత్తులో పెట్టుబడులు భారీగా వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈ రంగాల్లో పెట్టుబడులకు అవకాశాలుండేలా 4.0 ఏరోస్పేస్, డిఫెన్స్ పాలసీ తీసుకురావాలని అదికారులకు స్పష్టం చేశారు. జాతీయ భద్రతకు ప్రాధాన్యం ఉండేలా పాలసీలో మార్పులు, చేర్పులు చేయాలని చెప్పారు. ఈ సమావేశానికి ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ రంగ సలహాదారు సతీశ్ రెడ్డి వీడియో కానారేన్సు ద్వారా పాల్గొన్నారు.

**ప్రాంతాల వారీగా పరిశ్రమలు** ప్రాంతాల వారీగా ఏరోస్పేస్, డిఫెన్స్ పరిశ్రమలు స్థాపించేలా కార్యాచరణను రూపొందించాలని పరిశ్రమల శాఖను సీఎం చంద్రబాబు ఆదేశించారు. విశాఖ-శ్రీకాకుళంలో నావల్ క్లస్టర్, జగ్గయ్యపేట- దొనకొండ ప్రాంతాలలో మిస్సైల్, ఆయుదాల తయారీ, కర్నూలు-ఓర్వకల్లులో మనవరహిత విమానాలు, డ్రోన్ల తయారీ, లేపాక్షి-మడకశిర క్లస్టర్‌లో ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలకు ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం నిర్దేశించారు. డీఆర్‌డీవో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌ను నెలకొల్పాలని సీఎం స్పష్టం చేశారు. తిరుపతిని రీసెర్చ్ అండ్ డెవల్‌పమెంట్ హబ్‌గా తీర్చిదిద్దాలని సూచించారు. మరోవైపు మడకశిర క్లస్టర్‌లో భారత్ ఫోర్జ్, బీఎండబ్ల్యూ సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నాయని సీఎం వెల్లడించారు. రాష్ట్రంలో 23 సంస్థలు ఇప్పటికే రూ.22,000 కోట్ల పెట్టుబడులను పెట్టాయని అధికారులు వివరించారు.

**ఎంఎసఎంఈలకు ప్రోత్సాహం**

మిగిలిన రాష్ట్రాల కంటే ఎంఎసఎంఈ ఉత్పత్తులను ప్రత్యేకంగా ప్రోత్సహించాలని అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశించారు. దీనికోసం ఏడాదికి ప్రత్యేకంగా రూ.100 కోట్లతో కార్పసఫండ్ ఏర్పాట చేయాలన్నారు. లాజిస్టిక్స్‌కు సబ్సిడీ ఇవ్వాలని చెప్పారు. ఎంఎసఎంఈలను బలోపేతం చేయాలని, అనుబంధ పరిశ్రమల్లో ఉత్పత్తుల నాణ్యతలో ఒక విధానం ఉండేలా చూడాలని స్పష్టం చేశారు.

# విద్యాసంస్థల కు 100 గజాల పరిధిలో సిగరెట్, గుట్కా, తంబాకు వంటి పొగాకు ఉత్పత్తులు విక్రయించకూడదు.

**నిబంధనలు ఉల్లంఘించిన యెడల “సిగరెట్లు మరియు ఇతర పొగాకు ఉత్పత్తులు చట్టం-2003 మరియు జువెనైల్ జస్టిస్ (కేర్ అండ్ ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్) యాక్ట్-2015” ప్రకారం కఠిన చర్యలు తీసుకొనబడును.**

**జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ పి ఐపిఎస్**

**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) జూన్ 23:** ములుగు జిల్లాలోని విద్యాసంస్థలకు 100 గజాల పరిధిలో ఉన్న దుకాణాలు మరియు వ్యాపార సముదాయాలలో సిగరెట్, గుట్కా, తంబాకు వంటి పొగాకు ఉత్పత్తులు అమ్మకూడదని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్.పి ఐపిఎస్ గారు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందరరేగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చే క్రమంలో ములుగు జిల్లాను కూడా డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చే దిశగా, యువతను, ప్రజలను మమేకం చేస్తూ మత్తు మాదకద్రవ్యాల పై విస్త ృత అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. అందులో భాగంగా విద్యార్థులు, యువత చెడు వ్యసనాలకు లోను కాకుండా ఉండేందుకు గాను విద్యాసంస్థలు ఉన్న ప్రదేశాలలో 100 గజాల పరిధిలో సిగరెట్, గుట్కా, తంబాకు వంటి పొగాకు ఉత్పత్తులు మరియు మద్యం విక్రయించకూడదు అని తెలియజేశారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఇటువంటి కఠిన నిర?యాలు అమలుచేస్తున్నట్లు తెలియజేశారు. ఎవరైనా నిబంధనలు మీరినట్లయితే అట్టి దుకాణాలు లేదా వ్యాపార సముదాయాల పైన కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు.



# ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి.





**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**ములుగు జిల్లా బ్యూరో( పల్లె వెలుగు జూన్ 23 :**

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి లతో కలిసి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. స్వీకరించారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణి ఆశ్రయిస్తున్నారని, వారి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని, ప్రజావాణి పోర్టల్ లోని పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో 56 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 23, గ ృహ నిర్మాణ శాఖకు 15, ఉపాధి కల్పనకు 01, పెన్షన్ 02, ఇతర శాఖలకు సంబంధించినవి 15 దరఖాస్తులను స్వీకరించగా వాటిని పరిశీలించిన అనంతరం సమావేశ మందిరంలోనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, తహసీల్దార్లు, ఎం పి డి ఓ లు, ఎంపిఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# మానవీయ దృక్పథంతో అర్జీల పరిష్కారం అత్యంత నాణ్యతతో చేపట్టాలి





### ఫిర్యాదుదారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించడంతోపాటు, సమస్యను ఓర్పుతో వినాలి.

### జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి

**భీమవరం చీఫ్ బ్యూరో జూన్ 23 పల్లె వెలుగు** సోమవారం జిల్లా కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి, డి ఆర్ ఓ మొగిలి వెంకటేశ్వర్లు, గ్రామ వార్డు సచివాలయం అధికారి వై దోసిరెడ్డి రెడ్డి, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి శివన్నారాయణ రెడ్డితో కలసి జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు నుండి అర్జీలను స్వీకరించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కు సంబంధించి అర్జీలు పరిష్కారంకు ప్రత్యేక శ్రద్ధ పెట్టి, ప్రతీ అర్జీకి చక్కని పరిష్కారం చూపాలని అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రతి అర్జీని ఆడిటింగు చేయడం జరుగుతుందని, ప్రజల నుండి అందే ప్రతి అర్జీని నిరీ?త సమయం లోపుగానే పరిష్కరించా లన్నారు. అర్జీల పరిష్కారంలో క్షేత్ర స్థాయిలో అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుని శాశ్వత పరిష్కారం చూపాలని, అప్పుడే ప్రజలకు మనపై నమ్మకం కలుగుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీల పరిష్కార ప్రగతిని ప్రతివారం సమీక్షించడం జరుగుతుందని, అర్జీలు రీ-ఓపెన్ అయినట్లైతే వాటికి గల కారణాలను తప్పక వివరించాలన్నారు. వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు ఆన్లైన్ తో పాటు తప్పనిసరిగా డైరీలో కూడా నమోదు చేసుకోవాలని, త్వరితగతిన పరిష్కారంకు అవకాశం కలుగుతుం దన్నారు. ప్రతి అర్జీ పరిష్కారంలో నాణ్యత కనబరచాలని, అర్జీలు రీఓపెన్ లేకుండా అధికారులు అత్యంత శ్రద్ద వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. మీ కోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 274 అర్జీలు వచ్చాయి, భీమవరం నరసయ్య అగ్ర హారం, 5 వార్డు, పార్క్ వీధి వాస్తవ్యులు అర్జీని సమర్పిస్తూ,ఈ వీధిలో సరైన డ్రైనేజీ వ్యవస్థ, రోడ్డు లేకపోవడం వల్ల వర్షపు నీరు రోడ్డుపై నిలిచి పోతోందని దానివల్ల దోమలు బెడద ఎక్కువగా ఉంటుందన్నారు. పలు పర్యాయాలు మున్సిపల్ కార్యాలయానికి ఫిర్యాదు చేసిన ఎటువంటి చర్యలు తీసుకోలేదని,రోడ్డు నిర్మించి డ్రైనేజీ సదుపాయం కల్పించాలని కోరారు.అత్తిలి మండలం, ఈడూరు గ్రామానికి చెందిన ఘంటసాయిబాబు అర్జీ సమర్పిస్తూ తనకు 60 సంవత్సరాలని,షుగర్ వ్యాధి వ్యాధి వల్ల డాక్టర్లు తన ఎడమకాలి వేళ్ళు తొలగించారని, తాను తోపుడు బండిలో పండ్ల వ్యాపారం చేసుకుంటూనన్నారు. అనారోగ్యముతో నడవలేకపోతున్నానని దయచేసి తనకు వ ృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలని కోరారు.గణపవరం మండలం చిలకంపాడు వాస్తవ్యులు బొడ్డుపల్లి దుర్గాభవాని అర్జీని సమర్పిస్తూ, నా భర్త రోడ్డు ప్రమాదంలో మరణించారని, తనకు ఒక కుమారుడు ఉన్నాడని, తనని, తన కుమారుడను భర్త కుటుంబ సభ్యులు ఇంటి నుంచి గెంటవేశారని, పెద్దల మధ్య సమస్య పెట్టిన పరిష్కారం కాలేదన్నారు. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన న్యాయం జరగలేదన్నారు. నాకు, నా బిడ్డకు నా అత్త ఇంటి వద్ద నీడ కల్పించాలని కోరారు. ఉండి మండలం ఉనుదుర్రు గ్రామస్తులు, న్యాయవాది గొర్రు ముచ్చు సుందర కుమార్ అర్జీ సమర్పిస్తూ, గ్రామం ఎస్సీ పేటలో పంచాయతీ చెరువు ఉందని, దీనికి నీరు వెళ్ళు ఇరిగేషన్ కాలువ ప్రక్కన ఆర్ అండ్ రోడ్డు ఆక్రమించి మధ్యలో ఇల్లు నిర్మించుకున్నారని, ఇళ్ల నుండి వచ్చే మురుగు నీరు పైపులు చెరువుకు వెళ్లే కాలువలో పెట్టారన్నారు. దీనివల్ల చెరువు కలుషితమై పశు వులు కూడా త్రాగడానికి పనికిరాకుండా పోయిందని, సుమారు 200 కుటుంబాలు ఈ చెరువు పై ద్వారా ఆధారపడి ఉన్నాయని, కావున కాలువ సర్వే చేయించి ఆక్రమణలు తొలగించి, వ్యర్థాల పైపులను కాలువలో పెట్టకుండా నిషేధించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. మొగల్తూరు మండలం కొత్తపాలెం గ్రామస్తులు చెన్ను వరలక్ష్మి అర్జీ సమర్పిస్తూ, తనకు శేరేపాలెం గ్రామంలో 42 సెంట్లు భూమి ఉందని, గ్రామ సభలో ఆన్లైన్ చేయమని ఫిర్యాదు చేసిన ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేన్నారు. బ్యాంకు ఎళీలీణం కొరకు సంప్రదించగా ముందుగా భూమి ఆన్లైన్ చేయించుకోవాలని సూచించారన్నారు. కావున తన భూమిని ఆన్లైన్ చేయించి, పట్టాదారు పాస్ పుస్తకం ఇప్పించాలని కోరారు.ఈ సమావేశంలో డిఆర్డిఏ, పిడి ఎం. ఎస్. ఎస్. వేణుగోపాల్ వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ జెడ్. వెంకటేశ్వరరావు, డి ఎం అండ్ హెచ్ ఓ జి.గీత భాయి, జిల్లా గ ృహ నిర్మాణ శాఖ అధికారి జి.పిచ్చయ్య మున్సిపల్ కమిషనర్ కె. రామచంద్ర రెడ్డి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరిశ్రమల అనుగుణమైన నైపుణ్యాలను అభివృద్ధి



**నంద్యాల ప్రతినిధి. జూన్ 23 .పల్లె వెలుగు** శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల, నంద్యాల ఇన్స్టోమతిక్స్ రీసెర్చ్ లాబ్స్ , హైదరాబాద్ తో ఒక కీలకమైన అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ప్రకారం, ఐఐమరియు ఐఐఐ విద్యార్థులకు పరిశ్రమలకు అనుగుణమైన నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వడం, హ్యాండ్స్-ఆన్ అనుభవం కల్పించడం, అతిథి ఉపన్యాసాలు, ప్లేస్మెంట్ సహాయం, అధ్యాపకులకు ఎఫ్డీపీ నిర్వహించడం మరియు విద్యార్థులకు ఇంటర్న్షిప్లు కల్పించడం జరుగుతుంది.ఈ అవగాహన ఒప్పందాన్ని ఇన్స్టోమటిక్స్ ప్రాంతీయ అధికారి వంశీక ృష?.కె మరియు ప్రిన్సిపాల్లు పరస్పరం మార్పిడి చేసుకున్నారు. ఈ సమావేశంలో కెరీర్ డెవలప్మెంట్ సెల్ డీన్ డా. జె. డేవిడ్ ఎస్. కుమార్, సిఎస్ఇ విభాగాధిపతి డా. ఎస్.ఎమ్.డి. ఫారూఖ్, విభాగాధిపతి డా. రామాదేవి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులకు పరిశ్రమలకు అనుగుణమైన నైపుణ్యాలను అభివ ృద్ధి చేసుకోవడానికి, తాజా సాంకేతిక ధోరణులను తెలుసుకునేందుకు మరియు మంచి ఉద్యోగ అవకాశాలు పొందేందుకు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేశారు.

## నిధుల జల్లు" గోరుకల్లు రిజర్వాయర్ ను నిలబెడుతుందా ?

### - బొజ్జా దశరథరామిరెడ్డి.



**నంద్యాల ప్రతినిధి. జూన్ 23 .పల్లె వెలుగు ):** గోరుకల్లు రిజర్వాయర్ కు అనుమతులు లభించి 30 సంవత్సరాలైనా పూర్తి కాకపోవడం అటుంచి, అసంపూర్తిగా నిర్మాణమైన రిజర్వాయర్ ఆచూకీ కూడా లేకుండా పోయే పరిస్థితి దాపరించిందనీ, అసంపూర్తిగా ఉన్న రిజర్వాయర్ నిర్మాణాన్ని పూర్తి చేయడానికి క ృషి చేయవలసిన నాయకులు.. ఆ పని చేయకపోగా రిజర్వాయర్ లో అధిక స్థాయిలో మేమే నీరు నిలబెట్టాం అని గొప్పలు చెప్పు కొనడానికి పడిన ఆత్రం గోరుకల్లు రిజర్వాయర్ మరియు ఎస్ ఆర్ బి సి ఆయకట్టుకు శాపంగా మారిందని రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆగ్రహం వ్యక్తం చేశారు.సోమవారం నంద్యాల సమితి కార్యాలయంలో గోరుకల్లు రిజర్వాయర్ భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తూ ఒక ప్రకటనను విడుదల చేశారు.శ్రీబాగ్ ఒడంబడికను గౌరవిస్తూ రాయలసీమలో చేపట్టిన ఏకైక ప్రాజెక్టు ఎస్ ఆర్ బి సి. అనీ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అంజయ్య గారు ముఖ్యమంత్రిగా ఎస్ ఆర్ బి సి ప్రాజెక్టు నిర్మాణానికి అంకురార్పణ చేసారు. వెనకబడిన రాయలసీమలోని 1,90,000 ఎకరాలలో సిరులు కురిపించే అవకాశం ఈ ప్రాజెక్టు కల్పించిందన్నారు. ఈ ప్రాజెక్టుకు గుండెకాయ లాంటి గోరుకల్లు రిజర్వాయర్ నిర్మాణానికి జాతీయ విత్తనాభివ ృద్ధి సంస్థ చైర్మన్ బొజ్జా వెంకట రెడ్డి క ృషితో, ప్రధానమంత్రి పీవీ నరసింహారావు సహకారంతో కేంద్ర జలవనుల శాఖ అనుమతులు లభించాయని బొజ్జా గుర్తు చేసారు.శ్రీశైలం రిజర్వాయర్ లో నీరు ఉన్నప్పుడు బనకచెర్ల క్రాస్ రెగ్యులేటర్ నుండి గోరుకల్లు వరకు ఉన్న కాలువ ద్వారా రోజుకు 2 టిఎంసీ ల నీటిని ఈ రిజర్వాయర్లో నింపడానికి అవకాశం ఉంది. అయితే అసంపూర్తిగా ఉన్న రిజర్వాయర్ లో అధిక స్థాయిలో నీరు నిలువచేయడం వలన రిజర్వాయర్ రివిట్మెంటు జారిపోవడంతో బలహీనమైన రిజర్వాయర్ కట్టలు తెగిపోతాయేమోనన్న భయంతో కేవలం 1/2 టి ఎం సీ నీటిని మాత్రమే రిజర్వాయర్ లోనికి తీసుకొనివస్తున్నారనీ, దీని వలన శ్రీశైలంలో వరద ఉన్నప్పటికీ గోరుకల్లు రిజర్వాయర్ లో నీటిని నింపుకొనలేని దుస్తితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.

# అతి సార వ్యాధిపై అవగాహన కార్యక్రమం



**శిరివెళ్ళ :-పల్లె వెలుగు** సోమవారం నాడు స్థానిక ఆసుపత్రి నందు అతిసారా వ్యాధి మాసోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న సమావేశంలో డాక్టర్ ముకేశ్ మాట్లాడారు . స్టాప్ డయేరియా జూన్ 16వ తేదీ నుండి జూలై 31 వరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా ఐదు సంవత్సరాలలోపు పిల్లలలో అతిసారా వ్యాధి ద్వారా సంక్రమించే మరణాలను తగ్గించడమే లక్ష్యమని తెలిపారు. ఇది నీళ్ల ద్వారా సంక్రమించే వ్యాధి అని అపరిశుభ్ర పరిసరాలు కలుషితమైన నీటి వల్ల వ్యాధి వ్యాపిస్తుందని తెలిపారు ఎక్కువగా నీరు లవణాలను కోల్పోయిన వాళ్లను డిహైడ్రేషన్ అంటామని దీనివలన ఎలక్ట్రోలైట్స్ డిస్టర్బ్ అవుతాయని తెలిపారు. తిరిగి నీటిని లవణాలను ఓఆర్ఎస్ ద్వారా భర్తీ చేసి నివారించవచ్చని తెలిపారు. 24 గంటల్లో మూడు నాలుగు సార్లు నీళ్ల విరేచనాలు అవుతుంటే అతి సారావ్యాధిగా అనుమానించవచ్చు అని తెలిపారు. 14 రోజులు అంతకన్నా ఎక్కువ రోజులు విరోచనాలు అవుతుంటే డిహైడ్రేషన్ మరియు పోషకాహార లోపము వల్ల అపాయం అని తెలిపారు. ఐదు సంవత్సరాల్లో పిల్లలు అతిసారం సాధారణమని తెలిపారు. సాధారణంగా నీళ్ల విరోచనాలు మూడు నాలుగు రోజులలో తగ్గుతుంది అని తగ్గకపోతే వైద్యుని సంప్రదించాలని తెలిపారు. తదనంతరము డాక్టర్ ఆంజనేయులు నాయక్ మరియు సిహెచ్ఓ రామ్మోహన్ రెడ్డి మాట్లాడారు. ఈ ఉద ృత అతి సారా వ్యాధి నియంత్రణ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి అతి సారా వ్యాధి అనుమానిత కేసులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు మరియు జింకుమాత్రలు పంపిణీ చేస్తారని తెలిపారు. మరియు అతి సారా వ్యాధి నివారణ పై తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకుఅవగాహన కల్పిస్తారని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించడము చేతుల పరిశుభ్రత పాటించడము ముఖ్యమని తెలిపారు. చిన్నపిల్లలకు రోటా వైరస్ వ్యాక్సిన్ ఇప్పించడం ద్వారా అతిసారా వ్యాధి నుండి రక్షణ పొందొచ్చని తెలిపారు. నోరు ఎండిపోవడం కళ్ళు గుంతలు పడి పీక్కు పోవడం చర్మంపొడారిపోవడం శరీరంలో నీటి శాతం తగ్గిపోవడం వ్యాధి లక్షణాలని తెలిపారు. సురక్షితమైన నీటిని అంటే కాచి చల్లార్చి వడపోసిన నీటిని మాత్రమే త్రాగాలని నీటి వనరులు కలుషితం కాకుండా కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ సరస్వతి ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిరు పేద కుటుంబాన్ని ఆదుకున్నమన జ్ఞాన నిధి సేవా సంస్థ.




**బేతంచెర్ల జూన్ 23 (పల్లె వెలుగు ).** బేతంచెర్ల పట్టణం నందున్న జ్ఞాన నిధి సేవ సంస్థ వారి ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి రెండు నెలలకు సరిపడా నిత్యవసర వస్తువులు మరియు కొంత నగదును సోమవారం అందజేయడం జరిగింది.నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం బేతంచెర్ల పట్టణం దుర్గాపేట కాలనీకి చెందిన నడ్డి వెంకట్ స్వామి, నడ్డి నాగమ్మ ల కుమారుడు నడ్డి వెంకటేశ్వర్లు ఇటీవలే అకాల మరణం చెందాడు. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి సరిగా లేదు. తినడానికి కూడా నిత్యవసర సరుకులు లేనందున వారు మన జ్ఞాన నిధి సేవా సంస్థను సంప్రదించి, సాయం చేయమని కోరడమైనది. మన జ్ఞాన నిధి సేవా సంస్థ సభ్యులు వారి యొక్క ఆర్థిక ఇబ్బందులను గుర్తించి, మన జ్ఞాన నిధి సేవా సంస్థ తరపున రెండు నెలలకు సరిపడా నిత్యవసరమైన సరుకులు మరియు కొంత నగదు సహాయం అంద చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జ్ఞాన నిధి సేవా సంస్థ సభ్యులు తిమ్మయ్య,ఆనంద్, శివక ృష?,మధుఈశ్వర్,అఖిల్, మధు,ఎల్లయ్య,ప్రసాద్,నరేంద్ర, రాజేంద్రతదితరులు పాల్గొనడం జరిగింది.

# పిజిఆర్ఎస్ లో అందిన అర్జీల సత్వర పరిష్కారమే లక్ష్యం..



### అర్జీల పరిష్కారంలో అర్జీదారుని సంత ృప్తే ధ్యేయం.

### పిజిఆర్ఎస్ లో 337 అర్జీల రాక..

### జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి..

**ఏలూరు,చీఫ్ బ్యూరో జూన్,23: పల్లె వెలుగ** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)వేదికలో అందిన అర్జీల సత్వర పరిష్కారమే లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ద్వారా జిల్లా నలుమూలలు నుండి వచ్చిన అర్జీదారులు నుండి అర్జీలను జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి స్వీకరించారు.జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా జాయింటు కలెక్టరు పి.ధాత్రిరెడ్డి,జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు,ఎస్సీ కార్పొరేషన్ ఇడి యం.ముక్కంటి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె. భాస్కర్ అర్జీలను స్వీకరించారు. సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ లో 337 అర్జీలు అందాయని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ అర్జీల పరిష్కారంలో ఎటువంటిజాప్యానికి తావులేకుండా నాణ్యతతో పరిష్కరించాలన్నారు. అర్జీదారుని సంత ృప్తే ధ్యేయంగా అర్జీల పరిష్కారతీరు వుండాలని స్పష్టం చేశారు. అర్జీలు రీ-ఓపెన్ కాకుండా పరిష్కార చర్యలు ఉండాలన్నారు. ఫిర్యాదుదారులతో ముఖాముఖీగా మాట్లాడి ఫిర్యాదుదారుల సమస్యలను తెలుసుకుని పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు.జిల్లా అధికారులు వారి శాఖలకు సంబంధించిన అర్జీలను క్షుణంగా పరిశీలించి తమ సిబ్బందితో నిరీ?త గడువులోగా త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యలు తమ పరిధిలోనివి కానప్పుడు వెంటనే సంబంధిత శాఖకు పరిష్కారం కోసం పంపాలని అధికారులకు కలెక్టరు సూచించారు.

**అందిన అర్జీలలో కొన్ని...** కలిదిండి మండలం కొండంగి



గ్రామానికి చెందిన దుగ్గిరాల పార్వతి.నా పంట భూమిని రీసర్వే చేశారని, కాని కొద్ది భూమిమిగిలి ఉంది, అదికూడా రీ సర్వే చేసి, హద్దులు నిర?యించి ఆన్లైన్ చెయ్యాలని కోరారు. ద్వారకాతిరుమల మండలం యం.నాగులపల్లి గ్రామానికి చెందిన బూసనబోయిన పెద్దిరాజు తాను నిరుపేదనని, తనకు వ ృద్ధాప్య పెన్షన్ మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. జంగారెడ్డిగూడెం మండలం పేరంపేట గ్రామానికి చెందిన కె. బ్రహ్మారెడ్డి అర్జీనిస్తూ తన పేరున ఉన్న 70 ఏకరాలు భూమి ఇద్దరు కుమారులు తీసుకున్నారని, ఐనప్పటికీ వ ృద్ధాప్యంలో ఉన్న తనను చూడటం లేదని ఈ విషయంలో వ ృద్ధుల సంక్షేమ చట్టం కింద చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈకార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు,రెవిన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 38 వినతులు.

### అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి

**తిరుపతి చీఫ్ బ్యూరో జోన్ 23 పల్లె వెలుగు** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 38 వినతులు వచ్చాయని అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఫోన్ ద్వారా 11 మంది తమ సమస్యలు తెలుపగా, 27 మంది నేరుగా వచ్చి వినతులు సమర్పించారు. ఎన్.జీ.ఓ. కాలని వద్ద భవనం నిర్మిస్తున్నారని గ్రీన్ మ్యాట్ వేయకపోవడంతో ఇబ్బందులు వస్తున్నాయి పరిష్కరించాలని, యు.డి.ఎస్. ఓవర్ ఫ్లో అరికట్టాలని, డి.ఆర్.మహల్ వద్ద త్రాగునీరు, మురుగు నీరు కలుషితం అవుతున్నాయి పరిష్కరించాలని, తన అనుమతి లేకుండా నా పన్ను లో పేరును తన కొడుకు మార్చుకున్నాడు పరిష్కరించాలని, ఇంటి పన్ను మార్చాలని, దోభీ ఘాట్ నందు మౌలిక వసతులు కల్పించాలని, దోమలు అరికట్టాలని, సాయి విషు? లేఔట్ నందు ఆక్రమణలు తొలగించాలని, గంగమ్మ గుడి తూర్పు ముఖమున రావి చెట్టు తొలగించాలని కోరారని తెలిపారు. ఆయా సమస్యలను విభాగాల వారికి పంపి వెంటనే పరిష్కరించాలని ఆదేశించామని అదనపు కమిషనర్




తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, హార్టికల్చర్ ఆఫీసర్ హరిక ృష?, డి.ఈ.లు, ఏసిపి లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

## విభిన్న ప్రతిభావంతులకు ల్యాప్ టాప్ లు..

### 13 మంది దివ్యాంగులకు రూ. 4.68 లక్షల విలువైన ల్యాప్ టాప్ లు అందజేత..



**ఏలూరుచీఫ్ బ్యూరో,జూన్,23: పల్లె వెలుగు** ఐ.టి.ఐ., పాలిటెక్నిక్, డిగ్రీ, పోస్టు గ్రాడ్యుయేషన్ చదువుతున్న 13 మంది విభిన్న ప్రతిభావంతులకు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ల్యాప్ టాప్ లను పంపిణీచేశారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో విభిన్న ప్రతిభావంతుల శాఖ ఆద్వర్యంలో రూ. 4.68 లక్షల విలువైన ల్యాప్ టాప్ లను జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డితో కలిసి కలెక్టర్ వెట్రిసెల్వి పంపిణీ చేశారు. ల్ల ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ చదువులో లాణిస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. రెగ్యులర్ అర్హత కలిగిన విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థినీ విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా ల్యాప్ టాప్ లు అందించి వారి విద్యకు దోహదపడుతుందన్నారు. ద ృష్టి లోపం, బధిరులు, చలన వైకల్యముకల విద్యార్థినీ, విద్యార్థులకు వీటిని అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, విభిన్న ప్రతిబావంతుల శాఖ సహాయ సంచాలకులు బి. రామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బాగా చదువుకున్న వారు రాజకీయాల్లోకి రావాలి

**విద్యార్థులు పట్టుదలతో లక్ష్యాన్ని సాధించాలి**
**తల్లులను గౌరవించాలి, ఇల్లు దాటే ముందు వారి ఆశీర్వాదం తీసుకోవాలి**
**మనల్ని రక్షించే సైనికులకు గౌరవంగా సెల్యూట్ కొట్టాల్సిన బాధ్యత మనపై ఉంది**
**ఇంకొల్లులో డాక్టర్ డీవీఆర్ సైనిక్ స్కూల్ ను లాంఛనంగా ప్రారంభించిన మంత్రి లోకేష్**
**నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో సైనిక్ స్కూల్ ను ఏర్పాటుచేయడం ఆనందంగా ఉందని వ్యాఖ్య**

ఇంకొల్లు చీఫ్ బ్యూరో జూన్ 23 పల్లె వెలుగు బాగా చదువుకున్నవారు రాజకీయాల్లోకి రావాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. బాపట్ల జిల్లా ఇంకొల్లు గంగవరం రోడ్డులో మాజీ మంత్రి డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నూతనంగా నెలకొల్పిన డాక్టర్ డీవీఆర్ సైనిక్ స్కూల్ ను మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా సైనిక్ స్కూల్ ప్రధాన భవనంతో పాటు కంప్యూటర్, సైన్స్ ల్యాబ్, బాలబాలికల వసతి సముదాయం, క్యాంటీన్, మెస్ భవనాలను డీవీఆర్ సైనిక్ స్కూల్ సెక్రటరీ, కరస్పాండెంట్ హితేష్ చెంచురామ్ తో కలిసి మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన దగ్గుబాటి చెంచురామయ్య, దగ్గుబాటి నీలమోహన్ విగ్రహాలను మంత్రి ఆవిష్కరించారు.

**గురువులను దేవుడితో సమానంగా గౌరవించాలి** ఈ సందరరేగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. గురుబ్రహ్మ, గురువిషు?, గురుదేవో, మహేశ్వరహ అంటారు. పుట్టిన దగ్గర నుంచి చనిపోయే వరకు మన జీవితంలో గురువులు కీలకపాత్ర వహిస్తారు. నేను పదో తరగతి వరకు భారతీయ విద్యాభవన్ లో చదివాను. ఆనాడు ఉన్న మా ఉపాధ్యాయులు కానివ్వండి, ఇంటర్ లిటిల్ ఫ్లవర్ లో చదివినప్పుడు ఆనాడు ఉన్న అధ్యాపకులు కానివ్వండి.. మా గురువుగా ఉన్న ప్రొఫెసర్ రాజ్ రెడ్డి కానివ్వండి..ఇప్పుడు కూడా నా జీవిత ప్రయాణంలో ఎంతోమంది గురువులు నాకు సలహాలు, సూచనలు ఇస్తుంటారు. అందుకే గురువులను దేవుడితో సమానంగా గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉంటుంది. ల్ల మనం అందరం తల్లులను గౌరవించాలి, ఇల్లు దాటే ముందు వారి ఆశీర్వాదం తీసుకోవాలి మన జీవితంలో అన్ కండిషనల్ గా మనల్ని ప్రేమించేది మన తల్లి. ఈ రోజు పెద్దలు డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు సుందర్ పిచాయ్ గురించి చెప్పారు. నేను నిజంగానే ఆశ్చర్యపోయా. సుందర్ పిచాయ్ కోసం ఆయన తల్లి ఎన్నో త్యాగాలు చేశారు. తల్లుల త్యాగల వల్ల మనం చదువుకోగలుగుతున్నాం. తల్లుల త్యాగాల వల్ల మనం ఈ రోజు ఈ స్థాయికి వస్తున్నాం. అందుకే మనం తల్లులను గౌరవించాలి. ఇల్లు దాటే ముందు తప్పనిసరిగా తల్లి ఆశీర్వాదం తీసుకుని బయలుదేరాలని ఇక్కడ ఉన్న పిల్లలను కోరుతున్నా. పేదరికం నుంచి బయటకు రావాలంటే అదుతేమైన విద్యను అందించాలి ఈ రోజు నాకు చాలా ఆనందంగా ఉంది. పెద్దలు డాక్టర్ వెంకటేశ్వరరావు నాయకత్వంలో ఈ రోజు ఈ సైనిక్ స్కూల్ ను ఏర్పాటుచేసి మారుమూల ప్రాంతానికి ఏకంగా ఒక సైనిక్ స్కూల్ ను తీసుకురావడం జరిగింది. నేను బలంగా నమ్మేది పేదరికం నుంచి బయటకు రావాలంటే అదుతేమైన విద్యను అందించాల్సిన అవసరం ఉంది. విద్య వల్లే మన జీవితాల్లో అదుతేమైన మార్పులు వస్తాయి. ఆనాడు విజనరీ వ్యక్తి దగ్గుబాటి వెంకటేశ్వరరావు తండ్రి దగ్గుబాటి చెంచురామయ్య విద్య శక్తి ఏంటో తెలుసుకుని 1980ల్లోనే అదుతేమైన విద్యాసంస్థలను ఏర్పాటుచేశారు. ఇంటర్, డిగ్రీ, పీజీ కాలేజీలను ఏర్పాటుచేసి నిరుపేద కుటుంబాల పిల్లలకు ఆనాడు నాణ్యమైన విద్యను అందించడం జరిగింది. ఈ రోజు ఆయన వారసత్వాన్ని కొనసాగించేందుకు మా పెదనాన్న దగ్గుబాటి వెంకటేశ్వరరావు, పెద్దమ్మ దగ్గుబాటి పురందేశ్వరి , తమ్ముడు హితేష్, చెల్లి నివేదిత పేరిట అదుతేమైన స్కూల్స్ ను ఏర్పాటుచేశారు. కేజీ నుంచి పీజీ వరకు అదుతేమైన విద్య అందించాలనే లక్ష్యంతో ఈ కుటుంబం ఈ రోజు పనిచేస్తోంది. ఏ ఏడాది నుంచి సైనిక్ స్కూల్ ను ఏర్పాటుచేశారు. నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో సైనిక్ స్కూల్ ను ఏర్పాటుచేయడం ఆనందంగా ఉంది పెదనాన్న అధికారంలో ఉన్నా, లేకపోయినా అహర్నిశలు ప్రజల కోసం పనిచేయాలన్న మంచి ఆలోచనతో ఈ రోజు సైనిక్ స్కూల్ ను ఏర్పాటుచేయడం జరిగింది. గతంలో ఆయన ఎంపీగా, మంత్రిగా, ఎమ్మెల్యేగా ప్రజలకు సేవలందించారు. ఈనాడు పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ఈ రోజు సైనిక్ స్కూల్ ను ఏర్పాటుచేయడం నాకు చాలా ఆనందంగా ఉంది. ఇప్పుడు మూడో తరం కూడా వచ్చింది. ఆ మూడో తరం పేరే హితేష్. తాత, తండ్రి ఆలోచనలను ముందుకు తీసుకెళ్తున్నారు. నాణ్యమైన విద్య నిరుపేద విద్యార్థులకు అందించాలనే లక్ష్యంతో హితేష్ పనిచేస్తుండటం చాలా ఆనందంగా ఉంది. మీకు అండగా నిలబడతాం. ప్రభుత్వ పరంగా సహకరిస్తాం. ఈ పవిత్రమైన కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని కోరుతున్నాం. మనల్ని రక్షించే సైనికులకు గౌరవంగా సెల్యూట్ కొట్టాల్సిన బాధ్యత మనపై ఉంది సైనిక్ స్కూల్ గురించి మాట్లాడినప్పుడు నాకు గుర్తుకువచ్చేది పహల్గాం ఉగ్రదాది ఘటన. శత్రువులను ప్రధాని మోదీ గారు ధీటుగా ఎదుర్కొన్నారు. వారికి సరైన గుణపాఠం చెప్పారు.




మన సైనికులు మనకోసం నిలబడుతున్నారు. మనకోసం పోరాడుతూ జవాన్ మురళీనాయక్ చనిపోయారు. మురళీ నాయక్ తల్లిదండ్రులను నేను పరామర్శించాను. ఆ కుటుంబానికి ఆయన ఒక్కరే బిడ్డ. ఆర్మీలోకి వద్దని తల్లిదండ్రులు చెప్పినా దేశానికి సేవ చేస్తానని వెళ్లాడు. ఒకవేళ చనిపోతే దేశం మొత్తం కుటుంబానికి అండగా నిలుస్తుందని చెప్పిన వ్యక్తి మురళీ నాయక్. సైనికుల త్యాగాల వల్లే నేడు మనం సురక్షితంగా ఉండగలుగుతున్నాం. ఇలాంటి అదుతేమైన సైనికులను అందించేందుకే సైనిక్ స్కూల్ ను ఏర్పాటుచేశారు. మన ప్రాంతాల నుంచి వెళ్లిన సైనికులు తిరిగివచ్చినప్పుడు వారిని జచాగ్రత్తగా చూసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. సైనికులకు గౌరవంగా సెల్యూట్ కొట్టాల్సిన బాధ్యత మనపై ఉంది. ఇది మరువకూడదు.

**విద్యార్థులు పట్టుదలతో లక్ష్యాన్ని సాధించాలి** ఇక్కడ పిల్లలను చూస్తుంటే దేవాన్ష్ గుర్తుకువస్తున్నాడు. దేవుడు మనకు పరీక్షలు పెడతాడు. ఆ పరీక్షలు జయించే శక్తి కూడా ఇస్తాడు. ఒక్క ఎగ్జామ్ లో ఫెయిల్ అయితే ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మనం భయపడాల్సిన అవసరం లేదు. జీవిత ప్రయాణంలో మనం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటాం. మనందరం రోడ్ లెస్ ట్రావెల్ ఎంచుతకోవాలి. కష్టమైన మార్గమైనా ఎంచుకోవాలి. 40 ఏళ్లుగా గెలవని మంగళగిరిని ఎంచుకుని నేను పోటీచేశా. మొదటిసారి ఓడిపోయాను. రెండోసారి కసితో పనిచేసి రాష్ట్రంలో మూడో అత్యధిక మెజార్టీతో విజయం సాధించాను. నన్ను ఎంతో ఎగతాళి చేశారు. గెలుపే లక్ష్యంగా పెట్టుకుని పనిచేశా. పట్టుదలతో లక్ష్యాన్ని సాధించాలి.

**బాగా చదువుకున్న వారు రాజకీయాల్లోకి రావాలి**

రెండో సాహసోపేత నిర?యం విద్యాశాఖ తీసుకోవడం. చాలామంది వద్దన్నారు. ఛాలెంజ్ లు అంటే నాకు చాలా ఇష్టం. ఆ ఛాలెంజ్ లు స్వీకరిస్తా. ఏపీలో ప్రభుత్వ విద్య ఎలా ఉంటుందో చేసి చూపిస్తానని చెప్పడం జరిగింది. విద్యాశాఖలో సంస్కరణలు తీసుకువచ్చాం. దేశం మొత్తం రాష్ట్రం వైపు చూసేలా విద్యావ్యవస్థను తీర్చిదిద్దే బాధ్యత మన ప్రభుత్వం తీసుకుంటుంది. పిల్లలు ఛాలెంజ్ లను నవ్వుతూ స్వీకరించాలి. విశాఖలో జరిగిన ప్రపంచ యోగా దినోత్సవంలో 3 లక్షల మందికి పైగా యోగసనాలు వేసి గిన్నీస్ రికార్డ్ సాధించాం. ఇందుకు మంత్రుల సంఘం ఛాలెంజ్ గా తీసుకుని పనిచేశాం. యువతకు ఇక్కడే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. అనేక పెట్టుబడులు తీసుకువస్తున్నాం. బాగా చదువుకున్న వారు రాజకీయాల్లోకి రావాలి.

దేశంలో మార్పు కోసం కష్టపడాలి. రాజకీయల ద్వారా ఆ మార్పు తీసుకురావాలి. బాగా చదవండి. జీవితంలో సెటిల్ అయి దేశానికి సేవ చేసేందుకు తిరిగి రాజకీయాల్లోకి రావాలని కోరుతున్నానన్నారు. అంతకుముందు కళాశాల ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్ కు మాజీ మంత్రి డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, డాక్టర్ డీవీఆర్ సైనిక్ స్కూల్ సెక్రటరీ, కరస్పాండెంట్ హితేష్ చెంచురామ్ తదితరులు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, డాక్టర్ డీవీఆర్ సైనిక్ స్కూల్ సెక్రటరీ, కరస్పాండెంట్ హితేష్ చెంచురామ్, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, బాపట్ల ఎమ్మెల్యే వి.నరేంద్ర వర్మ, చీరాల ఎమ్మెల్యే ఎంఎమ్ కొండయ్య, మాజీ ఎమ్మెల్యే గరటయ్య, బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళీ, బాపట్ల ఎస్పీ తుషార్ డూడీ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రైడ్ ఆఫ్ ఇండియా స్విమింగ్.

**ప్రతిభ చూపిన బలగ గణేష్ ను అభినందించిన జిల్లా కలెక్టర్..**



ఏలూరు, చీఫ్ బ్యూరో జూన్, 23:పల్లె వెలుగు ౦ం జూన్ 16వ తేదీన ఇంగ్లాండ్ దేశం (లండన్) నుండి ఫ్రాన్స్ దేశం వరకు 34 కి.మీ. దూరం ను అట్లాంటిక్ మహా సముద్రం లో ఇంగ్లీష్ ఛానెల్ ను రిలే ప్రక్రియ పద్ధతి లో ఆరుగురి బ ృందంతో ఫ్రైడ్ ఆఫ్ ఇండియా ఎ టీమ్ స్విమ్మింగ్ చేస్తూ 13:37 నిమిషాలు వ్యవధిలో విజయవంతంగా ముగించారు. అందులో భాగంగా మన ఏలూరు కి చెందిన బలగ గణేష్ కూడా ఆ బ ృందంలో కలిసి స్విమ్మింగ్ చేసి ప్రతిభ కనబరిచారు. అంతే కాకుండా ఇలా ఈత ఈదిన వారిలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో మొట్ట మొదటి పారా స్విమ్మర్ గా నిలిచి పతకం పొందిన బలగ గణేష్ ను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అభినందించారు. అంతే కాకుండా బలగ గణేష్ ఏప్రిల్ 18 న శ్రీలంక నుండి ఇండియా వరకు 28 కి.మీ దూరం ను పాక్ జలసంధి ను 10:30 నిమషాలు వ్యవధిలో పూర్తి చేసి తెలుగు రాష్ట్రాల్లో నే మొట్ట మొదటి పారా స్మిమ్మర్ గా రికార్డు నెలకోల్పడం అభినందనీయమన్నారు. బలగ గణేష్ ను అభినందించిన వారిలో జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, డిఎస్డివో బి.శ్రీనివాసరావు,తదితరులు ఉన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ అవకాశాలు




భీమవరం చీఫ్ బ్యూరో జూన్ 23 పల్లె వెలుగు ఈ నెల 25న భీమవంలో మెగా ప్లేస్మెంట్ డ్రైవ్ (ఉద్యోగ దిక్సూచి) గోడ పత్రికను కలెక్టరేట్ పీజీఅర్ఎస్ సమావేశం మందిరంబిలో సోమవారం డి ఆర్ ఒ మొగిలి వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. పశ్చిమగోదావరి జిల్లాలోని డిజేబుల్ పీపుల్ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాల కల్పనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యా భివ ృద్ధి సంస్థ (స్కిల్ డెవలప్మెంట్ ) చే ఆర్ ఆర్ డి ఎస్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, భీమవరంలో ఈ నెల 25 న ఉదయం 10 గంటలకు మెగా ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుం దన్నారు. ఈ ప్లేస్మెంట్ డ్రైవ్ లో సుమారు 13 ప్రముఖ కంపెనీలతో పాటు మరికొన్ని ఇతర కంపెనీలలో ఉద్యోగఅవకాశాలు కల్పించడం జరుగుతుందని, వివిధ కంపెనీలలో మొత్తం 400 లకు పైగా ఉద్యోగావ కాశాలు కల్పించడం జరుగుతుందన్నారు.కావున 18-35 సంవత్సరాల వయస్సు కల్గిన పురుష, మహిళా అభ్యర్థులు అర్హులని కంపెనీల నియమాలను అనుసరించి ఎంపిక చేస్తారని,నిరుద్యోగ యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసక్తి ఉన్న వారు ఈ క్రింది లింక్ లో రిజిస్ట్రేషన్ చేసుకుని ఇంటర్వ్యూలకు హాజరు కాగలరు ఇతర వివరములకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించాలని తెలిపారు. ఈ సందరశ్లో, స్కిల్ డెవలప్మెంట్ నైపుణ్య అభివ ృద్ధి అధికారి పి. లోకమాన్ కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి శివన్నారాయణ రెడ్డి, గ్రామ వార్డు సచివాలయం అధికారి వై దోసి రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి జెడ్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ నవ్య

కర్నూలు పల్లె వెలుగు . కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య రాయచూరు వెళుతూ కర్నూలు ఎయిర్పోర్ట్ లో దిగిన సందరరేగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుఛరే అందించిన జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా.బి.నవ్య , అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా , డీఎస్పీ బాబూ ప్రసాద్ , ఎయిర్పోర్ట్ డైరెక్టర్ విద్యాసాగర్





# 'కర్నూల్ జిల్లా యువత పోరు' విజయవంతం

కర్నూలు పల్లె వెలుగు .... వైసీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు వై. శివారెడ్డి ఆధ్వర్యంలో.. నిరుద్యోగుల పక్షాన నిలుస్తూ ఈరోజు కర్నూలు కలెక్టరేట్ వద్ద నిర్వహించిన 'యువత పోరు' ధర్నాను విజయవంతం చేయడం జరిగింది వైసీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు మాట్లాడుతూ వైసీపీ అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల గురించే ఆలోచిస్తుందని తెలిపారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాలు మోసానికి గురవుతున్నారన్నారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను ఏడాది గడిచినా చంద్రబాబు నెరవేర్చలేదన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన నిరుద్యోగ యువతకు నెలకు రూ.3 వేలు నిరుద్యోగ భ ృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏడాదిగా ఉద్యోగాల కల్పన లేకపోగా ఉన్న ఉద్యోగాలను కూడా తొలగిస్తున్న పరిస్థితి ఉందన్నారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఈరోజు కర్నూలు కలెక్టరేట్ ఎదుట యువజన విభాగం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టాము ఈ కార్యక్రమంలో యువతను భాగస్వామ్యం చేసుకుని విజయవంతం చేసాము. ఈ కార్యక్రమం రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు బుట్ట ప్రతుల్ మరియు యువజన విభాగం రాష్ట్ర కార్యాదర్శులు బుసిన చంద్రశేఖర్ ,ధరణి , నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు దుర్గ ప్రసాద్ (పాణ్యం ) బాలు (కర్నూల్ ) నజీర్ (యెమ్మిగనూరు ) వెంకటేష్ (కోడుమూరు ) అశోక్ రెడ్డి (పత్తికొండ ) అశోక్ నాయుడు (ఆలూరు ) రాజశేఖర్ రెడ్డి (మంత్రాలయం )



# ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి



**పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిరీ?త గడువులోగా పరిష్కరించాలి**
**లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికపుడు చూడాలి**
**ఏ ఒక్క అర్జీ కూడా బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకూడదు**

**జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య**

కర్నూలు పల్లె వెలుగు ...పిజిఆర్ఎస్ లో వచ్చిన ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య అధికారులను ఆదేశించారు.. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా జాయింట్ కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జాయింట్ కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారాల పై అధికారులతో సమీక్షించారు.. పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిరీ?త గడువులోగా పరిష్కరించాలని బియాండ్ ఎస్ ఎల్ ఏ వెళ్లకుండా చూడాలని జాయింట్ కలెక్టర్ తెలిపారు.. లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికపుడు చూడాలని ఎట్ టూ వ్యూ లో ఏ ఒక్క అర్జీ కూడా ఉండకూడదన్నారు...సిఎంఓ గ్రీవెన్స్ కు సంబంధించి ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 7, కర్నూలు ఆర్డీఓ వద్ద 4, పత్తికొండ ఆర్డీఓ వద్ద 3, కలెక్టరేట్ ఏఓ వద్ద 3, సర్వే ఏడి , విద్య శాఖ, పశుసంవర్ధక శాఖ , డిఆర్డిఏ పిడి ల వద్ద ఒక్కొక్క దరఖాస్తు చొప్పున పెండింగ్ లో ఉన్న వాటిని బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకుండా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఇంచార్జి డిఆర్ఓ వెంకటేశ్వర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు..



## సమాచార శాఖ డీఐపిఆర్వో గా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్.పురుషోత్తం

నంద్యాల ప్రతినిధి. జూన్ 23 పల్లె వెలుగు ):సమాచార పౌర సంబంధాల శాఖ జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి (డీఐపిఆర్వో)గా సిహెచ్. పురుషోత్తం సోమవారం పూర్తి అదనపు బాధ్యతలను స్వీకరించారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.. అన్నమయ్య జిల్లాలో డిపిఆర్ఓ గా విధులు నిర్వహిస్తూ ప్రస్తుతం సాధారణ బదలీపై నంద్యాల జిల్లాకు రావడం జరిగిందన్నారు. ఈ జిల్లాలో డీఐపిఆర్వోగా బాధ్యతలు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సలహాలు, సూచనలు పాటిస్తూ.. శాఖా పరంగా, జర్నలిస్టుల సంక్షేమానికి, ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలు, అధికార కార్యక్రమాలను మీడియా ద్వారా మరింత విస్త ృతం చేస్తామన్నారు.కార్యాలయంలో అందరూ బాధ్యతాయుతంగా కలిసికట్టుగా కర్తవ్య నిబద్ధతతో ఉద్యోగ ధర్మాన్ని నెరవేరుస్తూ జిల్లా అభివ ృద్ధిలో తమవంతు భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా కోరారు. ఈ సందరరేగా కార్యాలయ సిబ్బంది నూతన డీఐపిఆర్వోకు అభినందనలు తెలియజేశారు.



# అధిక ఫీజులే లక్ష్యంగా ఉన్న కేశవరెడ్డి పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

**ప్రభుత్వ నిబంధనలు పాటించాని కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాల పై చర్యలు తీసుకోవాలని విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో గ్రీవెన్స్ నందు జిల్లా డీఈఓ శంషుద్దీన్ గారికి ఫిర్యాదు**

కడప ఇంచార్జ్ పల్లె వెలుగు జూన్ 23 కడప జిల్లా వ్యాప్తంగా ఉన్న కొన్ని కార్పొరేట్ ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు వారి ధనార్జనే ధ్యేయంగా విద్యార్థులు తల్లిదండ్రులకు ఒక ఫీజు చెప్పి మరొక ఫీజు రాబట్టడం జరుగుతోంది అలాగే కడప పట్టణంలోని కేశవరెడ్డి విద్యాసంస్థలో ఎటువంటి సదుపాయాలు లేకుండా ఒక పక్కన క్లాస్రూమ్స్ నిర్వహిస్తూ మరో పక్క అమ్మాయిల అబ్బాయిల హాస్టల్స్ ఏర్పాటు చేసి ఫీజులు రావటం జరుగుతా ఉంది విద్య హక్కు చట్ట ప్రకారం కనీస నిబంధనలు పాటించకుండా వారి సంపాదన ధ్యేయంగా కేశవరెడ్డి యాజమాన్యం వివరించడం జరుగుతోంది కౌమార దశలోన్న విద్యార్థిని విద్యార్థుల కు ఏదైనా సమస్య జరుగుతే తల్లిదండ్రులకు ఎవరు బాధ్యత వహిస్తారని విద్యార్థి సంఘాలుగా ఈ ప్రభుత్వాన్ని అడుగుతా ఉన్నాం పుస్తకాల పేరుతో యూనిఫామ్ పేరుతో బెల్టు ఐడి కార్డు పేరుతో విపరీతమైన ఫీజులు రావటం జరుగుతోంది అడ్మిషన్ల పేరుతో 3500 నుండి 10,500 రాబట్టడం జరుగుతోంది ఇది ఎంతవరకు న్యాయమని ఫ్రీ ఎడ్యుకేషన్ సంబంధించి అడ్మిషన్లు పొందిన తల్లిదండ్రుల నుండి కూడా అడ్మిషన్ల ఫీజు రావటం జరుగుతోంది వీటిని అరికట్టాలని కేశవరెడ్డి విద్యాసంస్థల్లో గతంలో అనేక ఆరోపణలు ఉన్నాయి ఫీజులే ధ్యేయంగా పనిచేసే స్కూల్ అని ఈ స్కూలుకు చెడ్డ గుర్తింపు ఉంది



కావున జిల్లా కలెక్టర్ గారైన మీరు చర్యలు తీసుకొని విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని ప్రగతిశీల విద్యార్థి యువజన సమైక్య ( పిఎస్ వైఫ్) రాష్ట్ర కన్వీనర్ ఓబులేష్ కత్తి, నేషనల్ డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ (%చీణూఖీ%) రాష్ట్ర అధ్యక్షుడు రమేష్,పిఎస్వైఎఫ్ జిల్లా కన్వీనర్ బయన్న జిల్లా పరిపాలనా అధికారులను ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకుడు సంపత్ తదితరులు పాల్గొన్నారు

# కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల నూతన పదవి బాధ్యతలు స్వీకరించిన,ఆసుపత్రి , డాక్టర్ సతీష్ కుమార్ మరియు డిప్యూటీ సిఎస్ఆర్ఎంఓ, డా.వి.పద్మజ

**ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు,**



కర్నూలు పల్లె వెలుగు పల్లె వెలుగు కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన, ఆసుపత్రి సి ఎస్ ఆర్ యు యం వో, డాక్టర్ %దీ.ఎ%.సతీష్ కుమార్ మరియు డిప్యూటీ సిఎస్ఆర్ఎంఓ, డా.వి.పద్మజ బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు. ఆసుపత్రి సి ఎస్ఆర్ఎంఓ, డాక్టర్ %దీ.ఎ%.సతీష్ కుమార్ గుంటూరు జి జి హెచ్ నుండి కర్నూలు ఆసుపత్రికి వచ్చినట్లు తెలిపారు.డిప్యూటీ సి ఎస్ ఆర్ ఎమ్ ఓ డా.వి.పద్మజ అనంతపురం జి జి హెచ్ నుండి కర్నూల్ ఆసుపత్రికి వచ్చినట్లు తెలిపారు.ఆసుపత్రి సూపరింటెండెంట్, డా. కె.వెంకటేశ్వర్లు కి మర్యాద పూర్వకంగా కలిశారు ఆసుపత్రి సంబంధించి పలు విషయాలు పై చర్చించినట్లు తెలిపారు.

# ఫీ "జులుం" అరికట్టడంలో విద్యాశాఖ విఫలం

**విద్యను వ్యాపారంగా మార్చిన చైతన్య, నారాయణ జీవో నెంబర్ 1,42 ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో అమలుకు చర్యలు చేపట్టాలి**

కడప ఇన్చార్జి పల్లె వెలుగు జూన్ 23 అక్షరాలపై లక్షలా వ్యాపారం చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలు విద్య హక్కు చట్టానికి తూట్లు పొడుస్తూ ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఆర్ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.ఎం. ఓబులేసు యాదవ్ డిమాండ్ చేశారు డీఈవో గారికి వినతి పత్రం ఇస్తున్న దళిత మిత్ర సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కైపు రామాంజనేయులు, ఆమ్ ఆద్మీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాసులు తదితరులు ఈ సందర్భంగా ఆర్.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు డి.ఎం. ఓబులేసు యాదవ్ మాట్లాడుతూ విద్యను వ్యాపారం చేసిన ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు అనుమతి లేకుండా అక్రమ అడ్మిషన్ చేస్తున్న యాజమాన్యాలకి అమ్ముడుపోయిన విద్యాశాఖ అధికారులు ప్రభుత్వ నిబంధనలను తుంగలోకి తొక్కిన కార్పొరేట్ విద్యాసంస్థలు పాఠశాల పేరుతో ముద్రించిన పాఠ్యపుస్తకాల అమ్మకానికి పెట్టిన ప్రైవేట్ కార్పొరేట్ యాజమాన్యం పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేస్తున్న కార్పొరేట్ యాజమాన్యం విద్యా సంవత్సరం ప్రారంభం నుండే అడ్మిషన్స్ ఫుల్ అయ్యాయని చెప్పడం విడురం అన్నారు ఫీజు నియంత్రణ చేయడంలో విద్యాశాఖ అధికారులు విఫలం అయిందన్నారు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజులు పెంచాలంటే డిస్టిక్ ఫీ రెగ్యులేషన్ కమిటీ ( డి ఎఫ్ ఆర్సి ) అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని జీవో నెంబర్ 42 ఒక పక్కన చెబుతూ ఉన్న ఆ నిబంధనలో విరుద్ధంగా ఇష్టానుసారంగా ఫీజులు పెంచుతున్నారని తెలిపారు యాజమాన్యం 1-1-1994 జీవో నెంబర్ 1 ప్రకారం పాఠశాల యాజమాన్యం ఐదు శాతం లాభాలు మాత్రమే ఆశించి 50% ఉపాధ్యాయులకు వేతనాలుగా చెల్లించాలని జీవో చెబుతున్న జీవో నిబంధనలను తుంగలోకి తొక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు అడ్మిషన్ కోసం డొనేషన్లు 3500 నుంచి 6000 వరకు వసూలు చేస్తున్నారన్నారు ఎల్కేజీ విద్యార్థికి 31,000 ఫీజు విద్యార్థి తల్లిదండ్రుల రక్తాన్ని ఫీజుల రూపంలో జలగల్ల పిలుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు బాత్రూంలను తలపించే తరగతి గదులు ఉన్న పర్మిషన్ల అర్హత లేని ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్య అందడం సాధ్యమా అని ప్రశ్నించారు ఫీజు స్ట్రక్చర్ ను నోటీసు బోర్డులో డిస్ప్లే చేయాలని డిమాండ్ చేశారు యూనిఫామ్స్, బుక్స్, ఇతర మెటీరియల్స్ విద్యాసంస్థలోనే



అమ్మకానికి పెట్టిన పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు జిల్లాలో నారాయణ చైతన్య విద్యాసంస్థలు ఒకచోట పర్మిషన్ తీసుకొని పదుల సంఖ్యలో బ్రాంచ్ లు పుట్టగొడుగుల వెలిసాయని తెలిపారు జిల్లాలో ఏ ఒక్క ప్రైవేటు కార్పొరేటర్ పాఠశాలలకు ఆటస్థలం లేదని, సర్టిఫికెట్ కూడా లేకుండా పాఠశాలలను నడుపుతున్నారని తెలిపారు విద్యార్థులను పాఠశాలలకు తీసుకెళుతున్న వ్యాన్లకు ఎన్ని స్కూల్ వ్యాన్లకు ఫిట్నెస్ సర్టిఫికెట్ తీసుకున్నారు ఇలా అనేక సమస్యలు ఉన్నాయని నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల నడుపుతున్న యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

# చీర్స్ కొట్టిన ఉపాధి హామీ సిబ్బందిపై ఏపిడి విచారణ

బనగానపల్లె జూన్ 23 పల్లె వెలుగు విధులకు ఎగనామం పెట్టి ఫీల్డ్ అసిస్టెంట్ ఇచ్చిన మందు పార్టీలో చీర్స్ కొట్టి తూలిన ఉపాధి హామీ సిబ్బంది వ్యవహారం పత్రికలు, టివి చానల్లో రావడంతో ఉపాధి హామీ పథకం జిల్లా ఉన్నతాధికారులు ఈ సంఘటనపై సీరియస్ అయ్యారు. ఈ వ్యవహారంపై విచారణ చేసి సమగ్ర నివేదిక ఇవ్వాలని ఏపిడి సాంబశివరావును ఆదేశించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో సోమవారం ఉపాధి హామీ పథక ఏపీ డి సాంబశివరావు కొలిమిగుండ్ల మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లి మందు పార్టీలో చీర్స్ కొట్టిన సిబ్బంది ఎవరెవరు అని విచారణ జరిపారు. అనంతరం ఆయన విలేకరులతో ఫోన్లో మాట్లాడుతూ మందు పార్టీ అంశంపై సమగ్రంగా విచారణ చేశానని జరిగిన అంశం పై ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తానని తెలిపారు.

# చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానంకు భక్తుని విరాళం



నందవరంశ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం అభివృద్ధి కొరకు అమ్మవారి భక్తులు ధర్మవరం వాస్తవ్యులు కుంకా సురేష్ బాబు %ఃఉ% సునీత వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి కొరకు 25,000/- రూ చందాను ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పి.వి.కుమార్ రెడ్డి సమక్షం లో ఆలయ అర్చక వేద పండితులకు అందచేశారు.

# యువత పోరుకు భారీగా తరలిన వైసీపీ యువత



బనగానపల్లె జూన్ 23 పల్లె వెలుగు

✓ నంద్యాల జిల్లా కేంద్రం లో వైయస్సార్ పార్టీ తలపెట్టిన యువత పోరు కార్యక్రమానికి బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆదేశాలతో పెద్ద ఎత్తున తరలి వెళ్లిన బనగానపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్ పార్టీ యువనాయకులు, కార్యకర్తలు,వైయస్సార్ పార్టీ రాష్ట్ర ఎస్టీ విభాగం కార్యదర్శి ఈశ్వర నాయక్, జిల్లా వైఎస్ఆర్ పార్టీ ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, బనగానపల్లె మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షులు సన్నల జనార్దన్ రెడ్డి, వైఎస్ఆర్ పార్టీ యువజన విభాగం అంబటి రవికుమార్ రెడ్డి, పసుపల గ్రామ సర్పంచ్ మోహన్, అవుకు మండలం వైఎస్ఆర్ పార్టీ యువజన విభాగం కునుకుంట్ల రామన్న, కైపా ప్రతాప్ రెడ్డి, వైయస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

# భావితరాలకు స్ఫూర్తి ఒలంపిక్ జ్యోతి



**- నగర ప్రధాన కూడలిలలో ప్రారంభమైన ఒలంపిక్ పరుగు.**

**- ఒలంపిక్ పరుగులో పాల్గొన్న 2500 మంది క్రీడాకారులు.**

**- విజేతలకు బహుమతులను ప్రదానం చేసిన మాజీ మంత్రి కె యి ప్రభాకర్,డీఈఓ శామ్యూల్ పాల్.**

కర్నూలు పల్లె వెలుగు . ఒలంపిక్స్ ఇచ్చిన సూర్తీతో భావితరాలకు క్రీడల పట్ల చైతన్యం తెచ్చేందుకు కలిసికట్టుగా కృషి చేద్దామని కర్నూలు ఒలంపిక్ సంఘం చైర్మన్,మాజీ మంత్రి కేఈ ప్రభాకర్ అభిప్రాయపడ్డారు.సోమవారం కర్నూలు జిల్లా ఒలంపిక్ సంఘం ఆధ్వర్యంలో అట్టహాసంగా ఒలంపిక్ రన్ వేడుకలను నిర్వహించారు. ముందుగా పాత నగరంలోని ఓల్డ్ టౌన్ నందు ఒలంపిక్ సంఘం సంయుక్త కార్యదర్శి అవినాష్ శెట్టి ఆధ్వర్యంలో పరుగును ప్రారంభించారు.రెండవ కేంద్రమైన కర్నూలు అవుట్డోర్ స్టేడియం నందు మాజీ మంత్రి కేఈ ప్రభాకర్, జిల్లా ఒలంపిక్ సంఘం సీఈవో విజయ్ కుమార్, నిర్వహణ కార్యదర్శి పి సునిల్ కుమార్ , జిల్లా హ్యాండ్ బాల్ సంఘం కార్యదర్శి డాక్టర్ రుద్రా రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీని ప్రారంభించారు.మూడవ కూడలి అయిన ఏపీఎస్పీ రెండవ బెటాలియన్ డి.ఎస్.పి మెహబూబ్ భాష పరుగును ప్రారంభించారు. నాలుగవ ప్రాంతమైన బిర్లా గేట్ వద్ద ఉన్న కాన ఖజానా వద్ద జిల్లా ఒలంపిక్ సంఘం కార్యదర్శి శ్రీనివాసులు, పి.ఈ.టి ల అధ్యక్షుడు జోసఫ్ లక్ష్మయ్య లు పరుగు ప్రారంభించారు. ఐదవ కూడలి అయిన చిన్నమ్మ సర్కిల్ వద్ద క్రీడా సంఘాల ప్రతినిధులు వేటరన్ సంఘం కార్యాదర్శి రవికుమార్, ఈశ్వర్ నాయుడు ల ఆధ్వర్యంలో పరుగున ప్రారంభించారు. అన్ని ప్రాంతాల్లో ప్రారంభమైన పరుగు రాజ్ విహార్ కు చేరుకొని అక్కడ సమూహంగా ఏర్పడి క్రీడా జ్యోతులతో అతిథులు కర్నూల్ ఔట్ డోర్ స్టేడియం చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ మంత్రి కేఈ ప్రభాకర్ మాట్లాడుతూ జిల్లాలో క్రీడా చైతన్యం నింపేందుకు గత 15 సంవత్సరాలకు గా కర్నూల్ నగరంలో రాజకీయాలకు అతీతంగా ఒలంపిక్ పరుగును నిర్వహిస్తున్నామన్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ పరుగులో పాల్గొని విజయవంతం చేయడం ఆనందదాయకమన్నారు.క్రీడలకు కర్నూల్ పట్టింది పేరు అని , ఒలింపిక్ పరుగు నిర్వహణ లో రాష్ట్రంలోనే కర్నూల్ ప్రథమం అన్నారు , జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ మాట్లాడుతూ క్రీడాకారులు అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని తాము ఎంచుకున్న క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు.ప్రపంచంలో ఎక్కడ చూసినా క్రీడాకారుడికి లభించిన గుర్తింపు ఏ ఇతరులకి లభించదని అన్నారు.మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శమంతకమని



మాట్లాడుతూ క్రీడాకారులు ప్రతిరోజు కొంత సమయాన్ని క్రీడ సాధనకు కేటాయి స్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు.క్రీడల్లో పాల్గొని వాటి ద్వారా వచ్చే ప్రశంసా పత్రాలతో ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలను సాధించవచ్చు అన్నారు. అనంతరం అంతర్ పాఠశాలల పోటీల్లో గెలుపొందిన విజేతలకు అతిథులు బహుమతులను అందజేశారు. పలు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు నృత్య ప్రదర్శన చూపరులకు కనువిందు చేసాయి, విశేషంగా ఆకట్టుకున్నాయి. ఐదు ప్రాంతాల నుంచి సుమారు మూడు వేల మంది క్రీడాకారులు పరుగులో పాల్గొని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో మానవతా సంస్థ అధ్యక్షుడు దీప్తి , కన్వీనర్ యాని ప్రతాప్, కర్నూల్ బార్ కౌన్సిల్ అధ్యక్షులు హరినాథ్ చౌదరి, బాక్సింగ్ అధ్యక్షుడు గంగాధర్ గౌడ్ స్కేటింగ్ అధ్యక్షులు సుధాకర్ గౌడ్, ఉషా శ్రీనివాసులు, పిఈటి లు సత్య, లోకేష్, శ్యామ్, ఆరిఫ్, జిల్లా తెక్వండొ సభ్యులు వీరేశ్ బాబు, శివ, విజయ డైరీ మేనేజర్, జిల అవోపా సభ్యులు, సాయి స్పోర్ట్స్ సెంటర్ క్రీడాకారులు, పలువురు పి ఈ టి లు క్రీడ సంఘాల ప్రతినిధులు క్రీడకారులు క్రీడాభిమానులు, పాల్గొని ఒలింపిక్ పెరుగును జయప్రదం చేశారు ,

# అనారోగ్యంతో వాటర్ వర్కర్ మృతి.



బేతంచెర్ల జూన్ 23 ( పల్లె వెలుగు . బేతంచెర్ల నగర పంచాయతీ కార్యాలయంలోని వాటర్ వర్క్స్ విభాగంలో పనిచేస్తున్న ముద్దవరం సుబ్బరాయుడు అనారోగ్య కారణం వల్ల, సోమవారం ఆయన ఇంటిదగ్గర చనిపోయారు.. ఈ విషయం తెలుసుకున్న బేతంచెర్ల నగర పంచాయితి కమిషనర్ హరిప్రసాద్ మాట్లాడుతూ బాగా పనిచేసే ఒక ఒక ఉద్యోగిని కోల్పోయామని, మృతుడు సుబ్బరాయుడు మృత దేహానికి పూలమాల వేసి నివాళు లర్పిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేయజేశారు.కమిషనర్ వెంట కౌన్సిలర్ రామాంజనేయులు కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వాటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అబ్దుల్లాపురం గ్రామ ప్రజలకు గమనిక..



పల్లె వెలుగు వెలుగోడు మండలంలోని వెంచర్ దగ్గర జరుగుతున్న కాలువ పనుల సందర్భంగా, అబ్దుల్లాపురం గ్రామానికి నీరు సరఫరా చేసే పైప్లైన్ పగలిపోయినది.ఈ కారణంగా ఈరోజు గ్రామానికి తాత్కాలికంగా నీటి సరఫరా నిలిపివేయబడింది. రేపు మరమ్మత్తులు పూర్తి చేసి మళ్లీ నీటి సరఫరా పునరుద్ధరిస్తామని తెలియజేయడమైనది. మీ సహకారం కోరుతూ పంప్ హౌస్ నిర్వాహకులు వెలుగోడు మండలం

# ఘనంగా గౌరచంద్ర మారమ్మ దేవి మండలి పూజ





అమరాపురం పల్లె వెలుగు జూన్ 23: మండల పరిధిలోని కేంకిర గ్రామం నందు భగీరథ వంశస్థులు మరియు మూడల గిరియప్ప కుటుంబీకుల ఆధ్వర్యంలో ఘనంగా శ్రీమాతా గౌర చంద్ర మారమ్మ దేవి కి సోమవారం ఉదయం 5 గంటల సమయంలో గంగా పూజ నిర్వహించి అనంతరం ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు మండలి పూజ ప్రత్యేక ఆహ్వానితుడు క్యాదికుంట అర్చకుడు శ్రీధర్ స్వామి వారిచే నిర్వహించడం జరిగిందని నిర్వాహకులు వీరేష్ మరియు మంజునాథ్ తెలిపారు. అనంతరం స్థానిక గౌర చంద్రమ్మ దేవి ప్రధాన అర్చకుడు శాంత అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దమ్మ తల్లి పూజారి తిప్పే స్వామి, మూడుల గిరియప్ప కుటుంబీకులు సిద్ధమ్మ, గంగమ్మ, గిరియప్ప, శాంత, మంజుల, యశోదమ్మ, లక్ష్మి మరియు భగీరథ కుటుంబీకులు పాల్గొన్నారు.

# యోగా తోనే క్రమశిక్షణ తో కూడిన ఆరోగ్యకరమైన జీవన శైలి సాధ్యం.

**- జిల్లా కలెక్టర్ శ్రీ దివాకర టీఎస్. ఐఏఎస్.**

ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు జూన్ 23 : శనివారం జిల్లా కేంద్రం లోని గిరిజన భవన్ లో వైద్య %ఉ% ఆరోగ్య శాఖ, ఆయుష్ శాఖ మరియు మహిళలు, పిల్లలు, దివ్యాంగులు మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ లు సంయుక్తంగా జిల్లా కేంద్రంలోని గిరిజ భవన్ లో అంతర్జాతీయ యోగా దశాబ్ది ఉత్సవ కార్యక్రమాలు మరియు "నషా ముక్త్ భారత్ అభియాన్" వారోత్సవాల ప్రాంభ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారితో ముందుగా యోగా ట్రైనర్ నేతృత్వం లో యోగా కి సంబంధించిన వివిధ ఆసనాలు వేయించడం జరిగింది. అనంతరం వివిధ రకాల దయ మెళకువలను నేర్పి జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ శ్రీ దివాకర టి ఎస్. ఐఏఎస్. ముఖ్య అతిథిగా హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీ దివాకర టీఎస్ ఐఏఎస్ మనిషి ఆధునికంగా ఎంత అభివృద్ధి చెందినా తను ఏంటి అన్నది తెలుసుకోలేక పోతున్నాడని, అసలు మనం అంటే ఏంటి, మనిషి మనిషిగా బ్రతకాలంటే పాటించవలసిన జీవన విధానం ఏంటి అనేది యోగా మనకు నేర్పుతుందని అన్నారు. ప్రేమ, సహనం, శాంతం, అహింస వంటి ఎన్నో గొప్ప గుణాలను యోగా మనకు నేర్పుతుందని అన్నారు. ధ్యానం చేయడం వలన మన ఆలోచనల మీద మనకు ఇయంత్రణ వచ్చి ప్రతీ వ్యక్తి అనుకున్న లక్ష్యాన్ని సాధించగలరని అన్నారు. నేడు సమాజం ఎంత ఎత్తుకు ఎదుగుతున్నా కూడా, వివిధ రూపాల్లో మత్తు, మాదక ద్రవ్యాలు యువతను చెడు వ్యసనాలకు బానిసను చేస్తున్నాయని, కావున మత్తు, మాదక ద్రవ్యాల వినియోగం యువత ఎదుగుదలకు గొడ్డలి పెట్టు అని అన్నారు. సమాజం ఎంత నాగరికంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ సమాజ వినాశనం కూడా అంతే వేగంతో మన మధ్యలో మత్తు, మాదక ద్రవ్యాల రూపం లో పొంచి ఉందని అన్నారు. ఆధునికత మాటున యువత పెడదారులు పట్టడం కూడా సమాజాన్ని ఇబ్బందుల్లోకి నెట్టి వేస్తుందని అన్నారు. యువత సత్ప్రవర్తన తో ఉంటూ చెడు వ్యాసనాలకు దూరం గా ఉంటూ ఎంచుకున్న లక్ష్యం వైపు ఎదగాలని, యోగ, ధ్యానం తోనే అది సాధ్యం అని అన్నారు.

అనంతరం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీ మహేందర్ జీ మాట్లాడుతూ గారు మాట్లాడుతూ యువత క్రమశిక్షణ కలిగి ఉండాలని, మత్తు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల మంచి జీవితాన్ని కోల్పోవాల్సి వస్తుందని, కావున చక్కటి ఆరోగ్యకమైన ఆహారం తీసుకుంటూ ఈ సమాజానికి బలమైన శక్తి గా యువత ఎదగాలని సూచించారు. అనంతరం జిల్లా సంక్షేమ అధికారి శ్రీ తుల రవి గారు మాట్లాడుతూ ఇనుప కండరాలు %--% ఉక్కు నరాలు కలిగిన యువతే ఈ దేశానికి శక్తి అని స్వామి వివేకానంద అన్నారు. సాంకేతిక అభివృద్ధి లేని రోజుల్లో ఈ మత్తు మాదక ద్రవ్యాల వినియోగం అంతగా వ్యాప్తి చెందలేదని కానీ, సాంకేతికత అందుబాటులోకి వచ్చిన ఈ రోజుల్లో చెడు ఎంత దూరంలో ఉన్నా వెంటనే వ్యాప్తి చెందుతుందని అన్నారు. అనంతరం మహిళలు, పిల్లల, దివ్యాంగులు %ఉ% వయో వృద్ధుల సమాజం శాఖ ఆధ్వర్యంలో మత్తు, మాదక ద్రవ్యాల నిరోధానికి సంబంధించి రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. చివరగా "నషా ముక్త్ భారత్" కి సంబంధించి మాదకద్రవ్యాల నిర్మూలనకు అంతా కట్టుబడి ఉంటామని పాల్గొన్న వారితో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.

# గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అవినీతిని అరికట్టాలి

## -ప్రతి పేదవానికి ఇళ్ల స్థలం మంజూరు చేసి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు కేటాయించాలి




నంద్యాల ప్రతినిధి. జూన్ 23 . పల్లె వెలుగు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అవినీతిని అరికట్టి పథకాన్ని సక్రమంగా ఉపయోగించాలని గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు నివాస యుగమైన ఇళ్ల స్థలాలు కేటాయించి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రాధాకృష్?.అధ్యక్షతన నంద్యాల పట్టణంలోని నూనెపల్లి ఫ్లైఓవర్ దగ్గర నుంచి కలెక్టర్ ఆఫీస్ వరకు ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం. డిఆర్ఓ రామ్ నాయక్ కి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ మాట్లాడుతూ 2011వ సంవత్సరం నుండి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి జాతీయ ఉపాధి హామీ పథకానికి కేంద్రంలో నిధులు తగ్గిస్తూ వస్తుందన్నారు. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నటువంటి వ్యవసాయ కూలీలు సరే నాకు ఉపాధి లేక తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు.దశాబ్దాలుగా పేద ప్రజలకు సరైన తిండి పెట్టండి అని లేదా ఉపాధిని కల్పించాలని చేసిన పోరాటాల ఫలితమే ఈనాటి జాతీయ ఉపాధి హామీ పథకం అన్నారు.కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం (యూపీఏ 1) అధికారంలో ఉన్నప్పుడు అనేక ప్రజా పోరాటాల ఫలితంగా ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం జాతీయఉపాధి హామీ పథకం తీసుకువచ్చింది అన్నారు.2014 ఎలక్షన్ల కన్నా ముందు నరేంద్ర మోడీ పేద ప్రజల ఉపాధి కోసం కృషి చేస్తానని చెప్పి దాదాపు 30 కోట్ల జాబ్ కార్డు దారులు ఉండగా వారికోసం బడ్జెట్లో 80 వేల కోట్లు కేటాయించాల్సింది ఉండగా ప్రస్తుతం 26 వేల కోట్ల రూపాయలు కేటాయిస్తూ కొత్త కొత్త నిబంధనల పేరుతో ఉపాధి హామీ పథకానికి బిజెపి ప్రభుత్వం నిధులు తగ్గిస్తూ వస్తుందన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులలో అవినీతి జరుగుతుందనే దానికి ఉదాహరణ జిల్లాలోని కొలిమిగుండ్ల మండలంలో జరిగిన ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి హామీ పథకంలో అవినీతిని ఏ విధంగా చేయాలో చర్చించుకోవడం దారుణం అని ఈ విషయంపై సంబంధిత అధికారులు జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకంలో పెండింగ్ బిల్లులు జనవరి నెల నుండి బకాయిలు ఉన్నాయన్నారు. వెంటనే నిధులు విడుదల చేసి ఉపాధి కార్మికులకు వారి అకౌంట్లో జమ చేయాలన్నారు.ఉపాధి హామీ పథకాన్ని రైతుల భూములలో పని చేసే విధంగా మార్చాలన్నారు. అదేవిధంగా ఉపాధి హామీ పథకంలో వ్యవసాయ కూలీలకు రోజుకు 700 రూపాయలకు వేతనాన్ని పెంచాలన్నారు.ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ జాతీయ జాతీయ ఉపాధి హామీ పథకం చట్టంగా మారిందంటే అందుకు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం పోరాటాల ఫలితమే అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో కేవలం పలికి వందనం పథకాన్ని మాత్రమే అమలు చేసి మిగిలిన పథకాల గురించి పట్టించుకోవడం లేదన్నారు.ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాధాకృష్? మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం లో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్ల ఇళ్ల స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు కేటాయించాలన్నారు. మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో ఆక్రమణలో ఉన్న రస్తా పోరంబోకు ప్రభుత్వ భూములు స్వాధీనం చేసుకొని భూములు లేని పేద ప్రజలకు పంచాలన్నారు. అలాగే గోస్పాడు మండలం శ్రీనివాసపురం గ్రామంలో 2009వ సంవత్సరంలో ఇచ్చిన ఇంటి పట్టాలకు రోడ్లు వేసి మౌలిక వసతులు కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి సోమన్న.ఆంధ్రప్రదేశ్ వ్యవసాయకార్మిక సంఘ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జి హరినాథ్. జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వి నారాయణ ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు జి లక్ష్మీదేవి, సిపిఐ ఆత్మకూరు తాలూకా కార్యదర్శి ప్రతాప్, మహానంది మండల సిపిఐ నాయకుడు ఆర్ సామేలు, మహిళా సంఘం పట్టణ కన్వీనర్ సుశీలమ్మ, ఏ ఐ టి యు సి పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు, రాజేశ్వరయ్య బుక్కాపురం. భాష. లక్ష్మమ్మ రమాబాయి.సులోచన మాబ్బి రహమత్ బి తదితరులు పాల్గొన్నారు.

## మహా వైభోగం ప్రదోషకాల నందీశ్వరాభిషేకం





మహానంది జూన్ 23 పల్లె వెలుగు మహానంది క్షేత్రంలో కొలువైన నందీశ్వరునికి వైభవంగా ప్రదోషకాల నందీశ్వరాభిషేకం నిర్వహించారు.సోమవారం జ్యేష' బహుళ త్రయోదశి మహా ప్రదోషం సందర్భంగా ఈవో శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు, అర్చకులు నందీశ్వరునికి విశేష పూజలు నిర్వహించారు.ముందుగా గణపతి పూజ,పుణ్యాహవా చనం,పంచామ ృతాలు,వట్టివేరు కురువేరు,విశేష చరి?కలు,వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో అభిషేకార్చనలు,హారతి పూజలు నిర్వహించారు.అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఇంచార్జీ సూపరింటెంట్ సుబ్బారెడ్డి,దేవస్థానం అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## బురదనీరు తొలగించండీ సార్





కొత్తపల్లి- పల్లె వెలుగు : మండల పరిధిలోని ఎదురుపాడు గ్రామంలో బీసీ కాలనీకి వెళ్లే రహదారిలో బురద పేరుకుపోతుంది. అటువైపుగానే ఎంపీయూపీ పాఠశాల, అంగన్వాడీ పాఠశాల ఉంది. అయితే ప్రతిరోజు పాఠశాలకు, అంగన్వాడీ కేంద్రాలకు వెళ్లే విద్యార్థులకు, బీసీ కాలనీవాసులు ఈ బురద నీటిలో వెళ్లాల్సి వస్తుంది. దీనికి తోడు డ్రైనేజీ కాల్వలు లేకపోవడంతో కులాయిల నీళ్లు, ఇళ్లల్లోని బట్టలు ఉతికిన నీళ్లు. వర్షం పడితే ఆనీరు కూడా రోడ్డుపై అలాగే నిల్వ ఉంటుందని గ్రామస్తులు వాపోతున్నారు. ఎన్ని సార్లు అధికారులకు. పంచాయతీ కార్యదర్శులకు విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపై ఉన్న బురద నీటిని తొలగించండీ సారు అంటూ అధికారులను కోరుతున్నారు.

## రుద్రవరం వెలుగు ఏపీఎంగా వసంత బాధ్యతలు స్వీకరణ



రుద్రవరం ప్రతినిధి జూన్ 23 పల్లె వెలుగు రుద్రవరం మండల వెలుగు ఏపీఎంగా వసంత సోమవారం బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు ఈ స్థానంలో విధులు నిర్వహించిన కల్పలత కర్నూలుకు బదిలీ అయ్యారు. కల్పలత బదిలీ అయిన తరువాత, సిరివెళ్ల మండల ఏపీఎం రాజశేఖర రెడ్డి ఇంచార్జిగా వ్యవహరించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, కర్నూలు నుండి బదిలీపై వచ్చిన వసంతను రుద్రవరం మండల వెలుగు ఏపీఎంగా నియమించారు. దీంతో ఆమె తన కొత్త బాధ్యతలను స్వీకరించారు.

## తల్లికి వందనం పథకం అమలుపై ఆనందోత్సవం



పల్లె వెలుగు వెలుగోడు: శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, సీఎం నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన తల్లికి వందనం పథకాన్ని విజయవంతంగా అమలు చేసినందుకు గుర్తుగా, వెలుగోడు పట్టణంలోని మహిళల కుట్టుమిషన్ శిక్షణ కేంద్రంలోఆయన చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు చంద్రబాబు గారి పథకాన్ని కొనియాడుతూ, ఇది తల్లుల గౌరవాన్ని పెంచే పథకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో అన్నారపు శేషిరెడ్డి, మండల అధ్యక్షులు అబ్దుల్ కలాం, పట్టణ అధ్యక్షులు మోమిన్ రసూల్ , హిదాయత్ అలీ ఖాన్, సయ్యద్ క్లస్టర్ ఇంచార్జ్ ఖలీల్ ఖాన్, డా. జాకీర్ హుస్సేన్, అమీర్ హంజా,రఘు స్వామి రెడ్డి, హుస్సేన్, మజీబ్, తదితర నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "తల్లులకు గౌరవం ఇవ్వాలన్న చంద్రబాబు గారి సంకల్పం ప్రతి ఇంటికి చేరాలి. ఈ పథకం మన సంస్కృతిని, విలువలను ప్రోత్సహించే విధంగా ఉంది," అని పేర్కొన్నారు.

## డెమోక్రటిక్ స్టూడెంట్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

జూపాడుబంగ్లా జూన్ 23 ( పల్లె వెలుగు మండల కేంద్రంలో స్టూడెంట్ యూనియన్ జిల్లా నాయకులు రంగస్వామి అధ్యక్షతన జిల్లా కార్యవర్గ నూతన ఎన్నిక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాయలసీమ ఇంచార్జ్ శరత్ హాజరయ్యారు.అనంతరం, రాయలసీమ జిల్లాల ఇన్చార్జి ఆర్ శరత్ నంద్యాల జిల్లా నూతన కమిటీ ఏర్పాటు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా మద్దూరువీరబాబు, వేటూరిరంగస్వామిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాయలసీమ ఇన్చార్జ్ ఆర్ శరత్ మాట్లాడుతూవిద్యా వ్యవస్థను కాపాడటమే డెమోక్రటిక్ స్టూడెంట్ యూనియన్ లక్ష్యం డెమోకటిక్ స్టూడెంట్ యూనియన్ రాయలసీమ జిల్లాలు ఇన్చార్జ్ ఆర్ శరత్ , మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, విద్య వ్యవస్థను పట్టి పట్టనట్లు గా వ్యవహరిస్తూ విద్యను నాశనం చేస్తున్నారు అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తల్లికి వందనం స్కీం కింద రాష్ట్రంలో 80 లక్షల మంది విద్యార్థులు స్టూడెంట్స్ ఉంటే కేవలం 67 లక్షల విద్యార్థులకు మాత్రమే తల్లికి వందనం వర్తించింది అని అన్నారు. జాతీయ నూతన విద్య విధానంతో విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుంది. నరేంద్రమోడీ తీసుకొస్తున్న విధానాలు కార్పొరేట్ కి మేలు చెయ్యడమే అని అన్నారు. విద్య వ్యవస్థను కాపాడుకోవడం కోసం విద్యార్థులు ఐక్యమత్యంతో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన డి యస్ యు జిల్లా కమిటీ ఏకగ్రీవ ఆమోదంతో ప్రకటించారు. 1) జిల్లా అధ్యక్షులు మద్దూరు వీరబాబు 2) జిల్లా ప్రధాన కార్యదర్శి వేటూరి,రంగస్వామి,ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా ఉపాధ్యక్షులు అశోక్ డోన్, వెంకీ బేతంచెర్ల జిల్లా సహాయ కార్యదర్శులు రంజిత్ కుమార్ రెడ్డి కర్నూల్, శేఖర్ మంత్రాలయం తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శేఖర్ ,నవీన్, రాజు, పాల్గొన్నారు.



## శ్రీశైలంలో అనుమానాస్పద ఆయుధాల గుర్తింపు



శ్రీశైలం జూన్ 23 పల్లె వెలుగు వాసవీ సత్రం వెనుక డివైడర్ పై లభ్యమైన బ్యాగ్

బ్యాగ్లో నాలుగు 9 బుల్లెట్లు, నాలుగు బుల్లెట్లు, 4 బులెట్ షెల్స్, ఒక ఎర్ర టవల్ లభ్యం అనుమానాస్పద బ్యాగ్ ను గుర్తించి పోలీసులకు తెలిపిన పారిశుధ్య సిబ్బంది పరిశీలుస్తున్న పోలీసులు

## నందీశ్వరస్వామివారికి విశేషపూజలు



శ్రీశైలం జూన్ 23 పల్లె వెలుగు ) (23.06.2025) త్రయోదశి సందర్భంగా నందీశ్వరస్వామి వారికి పరోక్షసేవగా విశేషార్చన జరిపించబడుతోంది. ప్రతీ మంగళవారం రోజున మరియు త్రయోదశిరోజులలో దేవస్థానసేవగా (సర్కారీ సేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. అయితే ప్రతి నెలలో కూడా త్రయోదశి రోజులలో అనగా శుద్ధ త్రయోదశి మరియు బహుళ త్రయోదశి రోజులలో భక్తులు నందీశ్వరస్వామివారి పూజను పరోక్షసేవగా జరిపించుకునే అవకాశం కూడా కల్పించబడింది. కాగా ఈ రోజు మొత్తం 46 మంది భక్తులు పరోక్షసేవగా ఈ నందీశ్వరస్వామి విశేషపూజను జరిపించుకుంటున్నారు. ఈ పరోక్షసేవలో తెలుగురాష్ట్రాల నుంచే కాకుండా మహారాష్ట్ర మరియు పశ్చిమబెంగాల్ నుంచి కూడా భక్తులు ఈ విశేషపూజను నిర్వహించుకుంటున్నారు. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రక ృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమ ృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి ఆకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతోంది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకుమహాగణపతిపూజను జరిపించబడుతోంది. ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామ ృతాలతోనూ, ఫలోదకాలతో హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువరో?దకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది. వ ృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వరస్వామివారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలను చేస్తారు. అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది.

## కూటమి ప్రభుత్వ సుపరిపాలన తొలి అడుగు చారిత్రాత్మకం



అమరావతి:చీఫ్ బ్యూరో జూన్ 23 పల్లె వెలుగు కూటమి ఏడాది పాలన ఒక చారిత్రాత్మక ఘట్టం, ఇదే స్ఫూర్తితో ప్రజా రంజక పాలన చేయడమే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయం... ఏడాది పాలనపై అమరావతిలో ఏర్పాటుచేసిన తొలి అడుగు సదస్సులో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించిన సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి ఎంపీ పురంధరేశ్వరి, మంత్రి లోకేష్. హాజరైన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీఎస్, ఉన్నతాధికారులు, హెచ్వోడీలు, జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు. ఈ సదస్సుకు హాజరైన వివిధ కార్పోరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్లు. ఏడాది సంక్షేమంపై సమీక్ష, అభివ ృద్ధిపై అవలోకనం, భవిష్యత్ కార్యాచరణపై చర్చ జరిగింది. మొదటి ఏడాదిలో జరిగిన అభివ ృద్ధి, సంక్షేమం వివరించి రెండో ఏడాది లక్ష్యాలపై సమావేశంలో చర్చించారు. అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులతో తొలిసారి భిన్నంగా ఈ కార్యక్రమం జరగడం విశేషం. రాజధాని అమరావతిలో సచివాలయం వెనుక భాగంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై "సుపరిపాలనలో తొలి అడుగు" సమావేశం భవిష్యత్తు కార్యాచరణ నిర్దేశిస్తుందని ఆహ్వానితులు ఆశాభావం వ్యక్తం చేశారు. కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్, ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు..

## పుస్తకపాణిగా కొలనుభారతి దేవి అమ్మవారు



కొత్తపల్లి- పల్లె వెలుగు మండల పరిధిలోని శివపురం గ్రామం సమీపంలో నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన కొలనుభారతి దేవి పుణ్యక్షేత్రంలో సరస్వతీ దేవి అమ్మవారు పుస్తకపాణిగా భక్తులకు దర్శమిచ్చారు. విశ్వావసు నామ సంవత్సరం, ఉత్తరాయణం శుక్ల పక్షం, 'గ్రీష్మ ఎలీలీతువు ఆరుద్ర కార్తె, బహుళ త్రయోదశి సోమవారం రోజున అమ్మవారు భక్తుల ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు శ్రీనివాసశర్మ అమ్మవారికి కుంకుమార్చన, పుష్పార్చన. బిల్వార్చన, అభిషేకం, మంగళహారతి వంటి విశేష పూజలు చేశారు. సోమవారం కావడంతో భక్తులు అమ్మవారిని సుదూర ప్రాంతాల నుంచి వచ్చి, వారి చిన్నారులకు అక్షరాభ్యాసాలు చేయించుకున్నారు.

## డిమాండ్ల సాధనకు గ్రామ సర్వేయర్ల రిలే దీక్షలు



బనగానపల్లె జూన్ 23 తమ డిమాండ్ల సాధన కోసం 25.6. 25 నుండి రిలే దీక్షలు చేపట్టనున్నట్లు గ్రామ సర్వేయర్ల సంఘం సభ్యులు తెలిపారు. ఈ మేరకు సోమవారం వారు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ కు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్వేర్లు మాట్లాడుతూ వారి డిమాండ్లను వివరించారు.1. జీవో ఎంఎస్ నెంబర్ 1 ప్రకారం హేతుబద్ధీకరణలో భాగంగా మిగులు సిబ్బంది అయిన 4722 మంది వి ఎస్ ఓ ల పై సమగ్ర నివేదిక ఇవ్వాలి 2. జీవో ఎంఎస్ నెంబర్ 161 ప్రకారం గ్రేడ్ 3 నుండి 2 కు మార్చి నందున పే స్కేల్ లో మార్పులు చేయాలి. 3. అన్ని జిల్లాల్లో సీనియార్టీ లిస్టు వెంటనే పబ్లిష్ చేయాలి.4. గ్రేడ్ 1 స్ట్రెంత్ ఫైనల్ చేయాలి.5 అర్హత కలిగిన వారందరికీ పదోన్నతులు వచ్చేలా సర్వీస్ రూల్స్ లో మార్పులు చేయాలి 6. ఇంతవరకు జరిగిన రీ సర్వేలో పెండింగ్ లో ఉన్న బిల్స్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. మంగళవారం నుండి సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరుకావాలని తీర్మానించారు

## ప్రజా ఉద్యమాలు నిర్వహించిన గొప్ప జాతీయవాది శ్యాం ప్రసాద్ ముఖర్జీజి



మహానంది జూన్ 23 పల్లె వెలుగు :- దేశవ్యాప్తంగా అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించి తన ప్రాణాలు అర్పించిన గొప్ప జాతీయవాది జనసంఘ్ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని బీజేపీ మహానంది మండలాధ్యక్షుడు కిరణ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.దేశవ్యాప్తంగా అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించి తన ప్రాణాలు అర్పించిన గొప్ప జాతీయవాది అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి, కో కన్వీనర్ రామసుబ్బయ్య గౌడ్,బీజేపీ కార్యకర్తలు రాజశేఖర్ గౌడ్,బాలకృష్? గౌడ్,వెంకటేశ్వర్లు,బోయ సురేష్ పాల్గొన్నారు.

# వాహనాలపై 'ప్రెస్', 'పోలీస్' స్టిక్కర్ లపై స్పెషల్ డ్రైవ్

## సంబంధంలేని వారు స్టిక్కర్లు వినియోగిస్తే చర్యలు అనధికారికంగా సైరన్లు వినియోగించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం జిల్లా ఎస్.పి శ్రీ ఇ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ గారి హెచ్చరిక

**కడప ఇన్చార్జ్ పల్లె వెలుగు జూన్ 23** కడప జూన్ 23: జిల్లాలో కొందరు జర్నలిస్టులు, పోలీసులు కాకున్నా తమ వాహనాలపై 'ప్రెస్', 'పోలీస్' అని స్టిక్కర్లు అతికించుకుని తిరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్.పి శ్రీ ఇ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ గారు హెచ్చరించారు. ఈ మేరకు జిల్లా ఎస్.పి గారు పత్రికా ప్రకటన విడుదల చేశారు. 'ప్రెస్', 'పోలీస్' విధులతో సంబంధం లేనివారు వాహనాలపై స్టిక్కర్లను అతికించుకోవడం చట్ట వ్యతిరేకమని ఎస్.పి గారు తెలిపారు. సంబంధిత గుర్తింపు కార్డులు లేకుండా తిరిగే వారి వాహనాలను స్పెషల్ డ్రైవ్ చేపట్టి తనిఖీ చేయడం జరుగుతుందని ఎస్.పి గారు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించే వారి వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. అలాగే, కొందరు అనధికారికంగా వాహనాలకు సైరన్లు బిగించి ధ్వని కాలుష్యానికి, తోటి వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తున్నట్లు తెలిసిందని, అలాంటి వాహనాలను తనిఖీలలో గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయం, కడప.



## శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో వర్షం కోసం ప్రత్యేక పూజలు.



**నందికొట్కూరు జూన్ 23( పల్లె వెలుగు** పట్టణంలోనే రామాలయం వీధిలో శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం భక్తాది ప్రజలు మరియు వాల్మీక సంఘం రాష్ట్ర నాయకులు గుజ్జుల గౌరీశ్వర నాయుడు ఆధ్వర్యంలో నీటి బిందెలతో శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి వారికి ఎంతో భక్తిశ్రద్ధలతో వర్షం కోసం ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో నియోజవర్గంలోని రైతన్నలు ఎంతో వ్యయ ప్రయాసలతో పంటలు వేసుకోవడం జరిగిందని వాల్మీక సంఘం రాష్ట్ర నాయకులు గుజ్జుల గౌరీశ్వర్ నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాలు కురవకపోవడంతో రైతన్నలు ప్రజలు తీవ్ర ఆందోళన గురవుతున్నారని వర్షాలు సమ ృద్ధిగా కురవాలని కోరుతూ సాంప్రదాయ పద్ధతిలో బిందెల తో నీటిని దేవుళ్లకు , దేవతలకు సమర్పించడం జరిగిందన్నారు. తద్వారా స్వామి వార్ల అనుగ్రహంతో వర్షాలు సమ ృద్ధిగా కురుస్తాయన్నా ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భక్త ప్రజలు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలి సీపిఐ ఎం ఎల్ లిబరేషన్



**నందికొట్కూరు జూన్ 23( పల్లె వెలుగు )**రాష్ట్రంలో భూమిలేని వేలాది కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించాలని సీపిఐ ఎం ఎల్ లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో ఇళ్లులేని కుటుంబాలతో కలిసి సోమవారం నందికొట్కూరు ఎమ్మార్వో కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో సీపిఐ ఎం ఎల్ లిబరేషన్ జిల్లా నాయకులు పిక్కిలి వేంకటేశ్వర్లు, ఏఐఎస్ఏ ఉమ్మడి జిల్లా కార్యదర్శి ఎస్.నాగార్జున లు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఒక సెంటు స్థలం తో పేద ప్రజలను ఉద్ధరించినట్లుగా జగన్మోహన్ రెడ్డిని చెప్పుకుంటున్నారని విమర్శించిన కూటమి ప్రభుత్వం నాడు మేము అధికారంలోకి వస్తే పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు స్థలం ఇస్తామని గ ృహ నిర్మాణానికి 5 లక్షలు ఇస్తామని హామీలు ఇచ్చినప్పటికీ, అవి ఇప్పటికీ అమలు చేయడమంలో పూర్తిగా విఫలమైందని వారు ఆరోపించారు. ఓటు అడిగే సమయంలో పేదల్ని ఉపయోగించుకుని, ఆపై వారి సమస్యలను విస్మరించడం ప్రభుత్వ చిత్తశుద్ధిని నిరూపిస్తుందని నేటికీ ఎంతో మంది నిరాశ్రయులుగా జీవిస్తూ, జీవన హక్కుల నుంచి దూరంగా ఉంటున్నారన్నారు. ఇది శ్రమ జీవులపై జరిగే సామాజిక వివక్షకు నిదర్శనమ్మన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను అమలు చేయాలని, అదేవిధంగా ఉచిత బస్సు సౌకర్యం ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు ఇవ్వాలని, వితంతు పింఛన్లు ఇవ్వాలని అర్హులైన బ్రతుకు కొరకు రేషన్ కార్డు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.లేకపోతే గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. అనంతరం తహసిల్దార్ శ్రీనివాసులకు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఏసన్న, సుధాకర్,ఏఐసీసీటియు నాయకులు కాటేపోగు సోమన్న రామక ృష? ఎల్లన్నాయుడు, ఇస్రాయిల్, వెంకటేశ్వర్లు,వడ్డే వేణు, ఈడిగ నరసింహ మధు గౌడ్, నారాయణ,మహిళా సంఘం నాయకురాలు ఎస్.బిబి లక్ష్మీదేవి మల్లేశ్వరమ్మ శ్యామల గోవిందమ్మ.తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ పరీక్ష పలితాలలో కుప్పం డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

**చిత్తూరు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు జూన్ 23 :** కుప్పం డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎస్వీ యూనివర్సిటీ విడుదల చేసిన మూడవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని కళాశాల చైర్ పర్సన్ శాంతా నాగరాజ్ సోమవారం తెలిపారు. బీకాంలో ఆజీజునిష 9.08 పాయింట్స్, దివ్యశ్రీ 9.05 పాయింట్స్, బి బి ఏ లో దేవదర్శిని 8.86 పాయింట్స్, హేమలత 8.86 పాయింట్స్, ముప్వ శ్రీ 8.52 పాయింట్స్, బిఎస్సి కంప్యూటర్ సైన్స్ లో మాధవి 8.58 పాయింట్స్, భరత్ 8.37 పాయింట్స్, బీ ఎస్సీ కెమిస్ట్రీలో గీతికా 8.58 పాయింట్స్, స్వర? 8.08 పాయింట్స్, బి సి ఎ లో సంధ్య 8.55 పాయింట్స్, ధరణి 8.36 పాయింట్స్, హేమలత 8.36 పాయింట్స్ కొన్ని సాధించి కళాశాలలో మొదటి స్థానంలో ర్యాంకులు సాధించారని తెలిపారు. అదేవిధంగా అడ్వాన్స్ అకౌంటింగ్ లో 4 మంది విద్యార్థులు 10కి 10 పాయింట్స్ సాధించారు. ఈ అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థిని విద్యార్థులకు కళాశాల చైర్పర్సన్ శాంతా నాగరాజ్, వైస్ చైర్మన్ సాగర్ రాజ్, ప్రిన్సిపల్ సుధారాణి అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.






# పట్టపగలే భారీ చోరీ



**ఆత్మకూరుజూన్ 23 పల్లె వెలుగు ,** ఆత్మకూరు పట్టణంలోని సాయిబాబానగర్లో సోమవారం పట్టపగలే భారీ చోరీ చిన్ననీటిపారుదలశాఖ వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లో ఏఈఈగా విధులు నిర్వర్తిస్తున్న డ్రె ఇంట్లో ఈ చోరీ జరిగింది. ఈ చోరీకి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. శరభారెడ్డి లో సమావేశం ఉండటంతో వెళ్లిపోయారు. శరభారెడ్డి కుమార్తెకు గత నెలలో వివాహం జరిగింది. దీంతో నూతన దంపతులతోపాటు శరభారెడ్డి భార్య కలిసి ఉదయం 11 గంటల సమయంలో వైఎస్సార్ స్మ ృతివనంలో ఫోటో, వీడియో షూటింగు కోసం వెళ్లారు. నంద్యాలలో సమావేశం ముగిసిన తర్వాత మధ్యాహ్నం ఇంటికి చేరుకున్న శరభారెడ్డి తలుపునకు ఉన్న గడియ పెకిలించటం గమనించాడు. వెంటనే భార్యకు ఫోన్ చేయటంతో తాము వైఎస్సార్ స్మ ృతివనంలో ఉన్నామని సమాధానం చెప్పటంతో కంగుతిన్నాడు. ఇంట్లోకి వెళ్లి చూడటంతో కబ్ బోర్డులు తెరిచి అందులోని దుస్తులు, సామాగ్రి చిందరవందరగాపడి ఉన్నాయి. దొంగలు ఇంట్లోకి ప్రవేశించి బంగారు, నగదు ఎత్తుకెళ్లాడని గ్రహించి పోలీసులకు సమాచారం అందజేశారు. ఈ చోరీలో రూ.27 లక్షల నగదు, 60 తులాల బంగారు ఎత్తుకెళ్లారని శరభారెడ్డి పోలీసులకు తెలిపారు. చోరీ విషయం తెలుసుకున్న సీసీఎస్ సీఐ సురేష్, క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ ఇంటి పరిసరాలు, చోరీ జరిగిన తీరును పరిశీలించారు. ఇంటి నుండి బయలుదేరిన జాగిలం సాయిబాబానగర్ నుండి జాతీయ రహదారివైపు వెళ్లింది. బంధువుల ఫిర్యాదు మేరకు రంగంలోకి ఆత్మకూరు పోలీసులు క్లూస్ టీమ్, సిసిఎస్ పోలీసులను పిలిపించి విచారణ చేపట్టారు



## పురపాలక శాఖ మంత్రివర్యులు నారాయణ గారితో సమావేశమైన నంద్యాల వరదరాజుల రెడ్డి ఎమ్మెల్యే



**ప్రొద్దుటూరు పల్లె వెలుగు✓ జూన్ 23** వెలగపూడి రాష్ట్ర సచివాలయం నందు పురపాలక శాఖ మంత్రివర్యులు నారాయణ గారితో సమావేశమై ప్రొద్దుటూరు పురపాలక సంఘానికి చేకూర్చవలసిన నిధులు,డ్రైనేజీ,రోడ్ల విస్తరణ తదితర అంశాలపై మంత్రి గారితో చర్చించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి

## సెయింట్ తెరిసా పాఠశాల యజమాన్య నిర్లక్ష్యం. మద్యం సేవించి బస్సు నడిపిన డ్రైవర్.



**మంచిర్యాల బ్యూరో జూన్ 23, పల్లె వెలుగు** మంచిర్యాల జిల్లా, తాండూర్ మండల కేంద్రంలోని సెయింట్ థెరిస్సా పాఠశాల నందు బస్సు డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న తోట సత్య నారాయణ అనే డ్రైవర్ మద్యం సేవించి స్కూల్ బస్సు నడుపుతూ, బస్సు నెంబర్ %టీ19టీ%5100 పై పిల్లలను ఎక్కించుకొని ఆచులాపూర్ నుండి తాండూర్ వైపు వస్తుండగా సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి అదే ప్రాంతంలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అటుగా వెళుతున్న బస్సును ఆపి డ్రైవర్ కు మద్యం పరీక్షలు చేయగా 205%ఎగ్ర% రాగా కేసు నమోదు చేసి అట్టి డ్రైవర్ను బెల్లంపల్లి మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచడం జరిగింది. మేజిస్ట్రేట్ డ్రైవర్ కు నాలుగు రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చారని సమాచారం..

## అదుపుతప్పిన కంటైనర్ తప్పిన ప్రమాదం



**ఆళ్లగడ్డప్రతినిధి జూన్ 23 పల్లె వెలుగు** చాగలమర్రి మండలం పెద్ద బోధనం గ్రామ సమీపంలో ఆక్సిజన్ లోడ్ తో వెళుతున్న ఒక భారీ కంటైనర్ అదుపుతప్పి పొలాల్లోకి దూసుకొని వెళ్ళింది. కర్నూల్ నుండి కడప వైపు వెళ్తున్న కంటైనర్ డ్రైవర్ పెద్ద బోధనం సమీపంలోకి రాగానే మద్యం సేవించి లారీ నడుపుతూ మత్తులో ప్రమాదానికి గురి చేసినట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటనలో లారీ డ్రైవర్ కు స్వల్ప గాయాలయ్యాయి. లారీ ప్రమాదం జరిగిన వెంటనే పెద్ద సంఖ్యలో ప్రజలు గుమి గూడి తిలకించారు.

## సుపరిపాలన కార్యక్రమంలో పాల్గొన్న :జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం చీఫ్ బ్యూరో జూన్ 23 పల్లె వెలుగు** విజయవాడ వేదికగా సోమవారం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, తాడేపల్లిగూడెం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని కోరుతూ: కమిషనర్ పి కిషోర్ కి వినతిపత్రం



**ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 23 పల్లె వెలుగు** సచివాలయ ఉద్యోగులు స్వంత మండలంలో పనిచేసే వెసులుబాటును ప్రభుత్వం కల్పించాలని సచివాలయ సిబ్బంది డిమాండ్ చేశారు. ఆళ్లగడ్డ మున్సిపల్ కార్యాలయం వద్ద సోమవారం సచివాలయ ఉద్యోగులు తమ సమస్యలపై ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. నేషనల్ ఇంక్రిమెంట్లు, జాబ్ చార్ట్ అమలు, సీనియర్ అసిస్టెంట్ గా పే స్కేల్ వర్తింపు తదితర సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సచివాలయ ఉద్యోగుల సంఘ నాయకుడు బాలస్వామి ఆధ్వర్యంలో కమిషనర్ కిశోర్ కు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో వీఆర్వో ఆంజనేయులు శివ నాగేంద్ర, అరుణ్ కుమార్ అపర?, వసంత సాగర్, కుమారి,రమాదేవి, నాగమ్మ, వీరేంద్ర రెడ్డి విశ్వనాథరెడ్డి, తేజ రెడ్డి పాల్గొన్నారు.

## స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించండి. సిపిఎం



**మైలవరం మండలం పల్లె వెలుగు జూన్ 23** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎన్నికల హామీలలో విద్యుత్ ఛార్జీలు పెంచమని స్మార్ట్ మీటర్లు వ్యతిరేకించండి అని చెప్పేసి ఆనాడు చెప్పినటువంటి నేతలు నేడు అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్లను బిగించి ప్రజల నెత్తిన విద్యుత్ చార్జీల భారాన్ని మోపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరనాల శివ నారాయణ, సిపిఎం మైలవరం మండల నాయకులు కొండయ్య తెలిపారు. సోమవారం నాడు సిపిఎం రాష్ట్ర కమిటీ ముద్రించిన స్మార్ట్ మీట్లను వ్యతిరేకించండి స్టిక్కర్లను వేపరాల గ్రామంలో ఇంటింటికి తిరిగి స్టిక్కర్లు అతికించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు అధికారంలోకి కుటమి ప్రభుత్వం వస్తే వైసిపి ప్రవేశపెట్టిన స్మార్ట్ మీట్లను తొలగిస్తామని విద్యుత్ ఛార్జీలు పెంచబోమని నొక్కి వ్యాఖ్యానించారని గుర్తు చేశారు విస్త ృతమైన సంక్షేమ పథకాలు అజెండాను ఎన్నికల ముందు ప్రకటించడంతో ప్రజలు నమ్మి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి ఊహించిన రీతి కంటే ఎక్కువ స్థాయిలో మెజార్టీ ఇచ్చారన్నారు. అధికారులకు వచ్చిన కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తయిన ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో చాలా వాటిని అమలు చేయలేదన్నారు. స్మార్ట్ మీటర్లు పెట్టమని చెప్పి విస్తృతంగా ఏర్పాటు చేస్తున్నారని విద్యుత్ ఛార్జీలు పెంచమని నమ్మి పలికి నేడు మోయలేని భారాలు ప్రజలపై వేస్తున్నారని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్మార్ట్ మీటర్ల బిగింపును ఆపాలని విద్యుత్ చార్జీల భారాన్ని ప్రజలపై వేయడాన్ని ఆపాలని లేకుంటే రాష్ట్ర ప్రజలు ఏ స్థాయిలో భారీ మెజార్టీ ఇచ్చారో ప్రతిపక్ష పార్టీకి ఇచ్చిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు సంజీవ రాయుడు పల్లా లక్ష్మీనారాయణ మోహన్ పాల్గొన్నారు.

## క్రీడాకారులను ప్రోత్సహించాలి : బిసి రాజారెడ్డి ఘనంగా అంతర్జాతీయ ఒలంపిక్ డే ర్యాలీ



**బనగానపల్లె జూన్ 23 పల్లె వెలుగు** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడాకారులకు తగిన ప్రోత్సాహం అందించాలని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి అన్నారు. బనగానపల్లె నెహ్రూ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ మరియు నెహ్రూ సీబీఎస్ఈ హై స్కూల్ ఆధ్వర్యంలోసోమవారం అంతర్జాతీయ ఒలంపిక్ డే ను ఘనంగా నిర్వహించారు. బనగానపల్లె ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం నుంచి పట్టణంలో నెహ్రూ స్కూల్ విద్యార్థులు ఒలంపిక్ డే రన్ ర్యాలీని నిర్వహించారు. ముందుగా బిసి రాజారెడ్డి, నెహ్రూ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు కోడూరు రవితేజా రెడ్డిలు ఒలంపిక్ టార్చ్ వెలిగించి ఒలంపిక్ డే రన్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా బిసి రాజారెడ్డి , కరస్పాండెంట్ కోడూరు హరినాద్ రెడ్డి, ప్రధాన ఉపాధ్యాయులు కోడూరు రవితేజా రెడ్డి, ప్రిన్సిపాల్ కోడూరు కమల్ తేజారెడ్డి మాట్లాడుతూ ... అంతర్జాతీయ ఒలంపిక్ డే దినోత్సవాన్ని జూన్ 23వ తేదీన ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారని అన్నారు.విద్యార్థులు క్రీడలలో పాల్గొని మరెన్నో పథకాలు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మంత్రి సత్య కుమార్ యాదవ్ చొరవతో ధర్మవరం డివిజన్ లో కొత్త కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటుకు పునాది

**మంత్రి సత్యకుమార్ యాదవ్ విజన్‌కు సంకేతంగా కొత్త కెవికె ప్రాజెక్టు**

**వ్యవసాయ రంగ అభివృద్ధికి మంత్రి చొరవ**

**మంత్రి సహకారంతో కొత్తగా ఏర్పడనున్న కృషి విజ్ఞాన కేంద్రం**



**ధర్మవరంచీఫ్ బ్యూరో జూన్ 23 పల్లె వెలుగు** రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చొరవ, సహకారంతో ధర్మవరం డివిజన్‌లో మరో కొత్త అభివృద్ధి కార్యక్రమం పునాది పడింది. వ్యవసాయరంగ అభివృద్ధికి, రైతులకు శాస్త్రీయ పద్ధతులు అందుబాటులోకి తెచ్చేందుకు సత్యసాయి జిల్లాలోని బత్తలపల్లి మండలం, అప్పెరచెరువు గ్రామంలో కొత్త కృషి విజ్ఞాన కేంద్రం (%ఖఎఖ%) స్థాపనకు దిశా నిర్దేశం జరిగింది. ఈ నేపథ్యంలో, మంత్రి సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టి, డాక్టర్ వై.ఎస్.ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం ద్వారా నిపుణుల కమిటీని నియమించింది. ఈ కమిటీ స్థల పరిశీలన, నీటి వనరులు, రహదారి సౌలభ్యం వంటి అంశాలపై అధ్యయనం చేసి నివేదికను జూలై 1, 2025 లోగా సమర్పించనుంది. ఈ కమిటీకి డా. సి. మధుమతి (అసోసియేట్ డైరెక్టర్, రాయలసీమ జోన్, తిరుపతి) ఛైర్మన్‌గా, డా. కె. సుబ్రమణ్యమ, డా. ఎం. శివ ప్రసాద్ మరియు డా. ఎం. బాలకృష? సభ్యులుగా ఉన్నారు. వారు త్వరలోనే గ్రామాన్ని సందర్శించి అవసరమైన అన్ని అంశాలపై అధ్యయనం చేపట్టనున్నారు. రైతులకు అధునాతన శాస్త్ర విజ్ఞానాన్ని అందుబాటులో కి తేవాలి:మంత్రి ఈ సందఠరేగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ, రైతుల అభివృద్ధి నా ప్రథమ లక్ష్యం. కేవలం ఆరోగ్యరంగమే కాదు వ్యవసాయ రంగాన్ని కూడా శక్తివంతం చేయాలనే దృక్పథంతో కృషి చేస్తున్నాం. కృషి విజ్ఞాన కేంద్రం రైతులకు శాస్త్రీయ మార్గదర్శకాలతో పాటు ప్రత్యక్ష సహకారాన్ని అందించనుంది. ఇది ధర్మవరం నియోజకవర్గంలో వ్యవసాయరంగానికి మేలు కలిగించే గొప్ప ముందడుగు. ఈ కేంద్రం ద్వారా గ్రామీణ రైతులకు శిక్షణ కార్యక్రమాలు, పంటల మార్గదర్శకాలు, కొత్త విత్తనాల ప్రదర్శనలు, సాగు సాంకేతికతలపై సూచనలు వంటి సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఈ మహత్తర ప్రయత్నం ధర్మవరం ప్రాంతంలో వ్యవసాయరంగ అభివృద్ధికి మార్గదర్శకంగా నిలుస్తుంది. స్థానిక రైతాంగం దీనివల్ల నేరుగా లాభపడతుందన్న విశ్వాసం వ్యక్తమవుతోంది.

## రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ

**జిల్లాలో 78347 మంది రైతుల ఖాతాల్లో రూ.96 కోట్ల 63 లక్షల రైతు భరోసా నిధులు జమ**

**ప్రభుత్వం విడుదల చేసిన రైతు భరోసా నిధులతో రైతుల్లో ఆనందం**



**ములుగు జిల్లా బ్యూరో(పల్లె వెలుగు ) జూన్ 23:** రైతు సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న ప్రాధాన్యత మరోసారి రైతు భరోసా నిధుల విడుదలతో వెల్లడైంది. 2025 వానాకాలం లో సాగుకు సిద్ధమవుతున్న ఈ సమయంలో రైతులకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచేలా ప్రభుత్వం రైతు భరోసా నిధులను జమ చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిధుల ద్వారా విత్తనాలు, ఎరువులు, ఇతర సాగు అవసరాలకు సంబంధించి రైతులకు మద్దతు లభించనుండటంతో, చాలా మంది రైతులు ముందుగానే అవసరమైన వ్యవసాయ సామాగ్రిని సిద్ధం చేసుకుంటున్నారు. ఈ విధంగా సాగుకు ముందు పెట్టుబడి సాయంగా రైతులకు రైతు భరోసా నిధులు అందడం ఎంతో మేలు జరుగుతుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రైతు భరోసా నిధుల విడుదల ద్వారా ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు కృతజ్ఞతలు తెలిపారు. సాగులో జాప్యం కాకుండా సకాలంలో సహాయం అందించడం అభినందనీయమని రైతులు పేర్కొన్నారు. రైతు అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం కొనసాగిస్తున్న చర్యలు భవిష్యత్తులో వ్యవసాయాన్ని మరింత స్థిరంగా, లాభదాయకంగా మార్చనున్నాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలో 2025 సంవత్సరం వానాకాలం సీజన్ కు గానూ ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయడం సోమవారం నుంచి ప్రారంభించింది. ఎకరానికి సంవత్సరం కు 12 వేల రూ. ల చొప్పున వానాకాలం 2025 సీజన్ కు 6 వేల రూ ల చొప్పున రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుంది.

**జిల్లాలో ఇప్పటి వరకు జూన్ 23 వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు**

78347 మంది రైతుల ఖాతాల్లో రూ.96 కోట్ల 63లక్షల నిధులు విజయవంతంగా జమయ్యాయని జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్ తెలిపారు. వానాకాలం 2025 రైతు భరోసా నిధుల పంపిణీపై మండలాల వారీగా వివరాలు జూన్ 23 ఉదయం 10 గంటల వరకు జిల్లాలో వానాకాలం 2025కు సంబంధించిన రైతు భరోసా నిధుల పంపిణీ విజయవంతంగా కొనసాగుతోంది. మొత్తం 9 మండలాల నుంచి 86273 మంది రైతులు ఈ పథకం ద్వారా లబ్ధిపొందేందుకు అర్హులుగా గుర్తించబడ్డారు. ఇందుకోసం 103 కోట్ల 70 లక్షల రూపాయల నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయడానికి చర్యలు తీసుకోగా, కాగా ఇప్పటి వరకు 78347 మంది రైతులకు 96 కోట్ల 63 లక్షల రూపాయల నిధులు విజయవంతంగా జమయ్యాయి.ఈ కార్యక్రమం రైతు సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు నిదర్శనమని, వ్యవసాయ అధికారులు మరియు బ్యాంకర్ల సమన్వయంతో ఈ పంపిణీ సమర్థవంతంగా కొనసాగుతోందని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు.

ఏటూరునాగారం మండలంలో 6605 మంది రైతులకు 7 కోట్ల 70 లక్షల రూ.లు, గోవిందరావుపేట మండలంలో 6271 మంది రైతులకు 7 కోట్ల 53 లక్షల రూ.లు, కన్నాయిగూడెం మండలంలో 4759 మంది రైతులకు 5 కోట్ల 58 లక్షలు, మంగపేట మండలంలో 9911 మంది రైతులకు 15 కోట్ల 27 లక్షల రూ.లు, తాడ్వాయి మండలంలో 7184 మంది రైతులకు 10 కోట్ల 88 లక్షల రూ.లు, వెంకటాపురం మండలంలో 7696 మంది రైతులకు 9 కోట్ల 26 లక్షల రూ.లు, వాజేడ్ మండలంలో 8261 మంది రైతులకు 9 కోట్ల 48 లక్షల రూ.లు, ములుగు మండలంలో 16915 మంది రైతులకు 18 కోట్ల 22 లక్షల రూ.లు, వెంకటాపూర్ మండలంలో 10745 మంది రైతులకు 12 కోట్ల 67 లక్షల రైతు భరోసా నిధులు వారి ఖాతాలలో జమ కావడం జరిగిందని తెలిపారు.

ప్రారంభంలోనే పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం అందజేసిన ఈ నగదును జిల్లాలను రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలుకు వాడుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉన్న కూటమి ప్రభుత్వం

**మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫారుక్**

**మంత్రి ఫారుక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన అల్తాన్ బాబా**



**అమరావతి:చీఫ్ బ్యూరో జూన్ 23 పల్లె వెలుగు** ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు రాష్ట్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి ఎన్ఎండి ఫారుక్. సోమవారం నాడు సూఫీ మత గురువులు మరియు హజ్రత్ సయ్యద్ షాబూఖారీ ఆస్థాన పీఠాధిపతి అల్తాఫ్ బాబా మంత్రి ఫారుక్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందఠరేగా మైనార్టీల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, వక్ఫ్ బోర్డ్ ఆస్తులను కాపాడాలని మంత్రిని కోరారు అల్తాఫ్ బాబా. ఈ సందఠరేగా మంత్రిని శాలువాతో సత్కరించారు అల్తాఫ్ బాబా. అనంతరం మంత్రి ఫారుక్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నారని స్పష్టం చేశారు. వారి సంక్షేమానికి బడ్జెట్లో ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నట్టు తెలిపారు. అదేవిధంగా వక్ఫ్ బోర్డు భూములు అన్యాకాంతం కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని.. తెలిపారు. ముస్లింల సంక్షేమానికి సంబంధించిన సలహాలు సూచనలు అందజేయాలని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి

## ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ**

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 29 అర్జీలు**




**కర్నూలు పల్లె వెలుగు .** ప్రజా ఫిర్యాదులు దృష్టికి రాగానే వాటి పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి కృష? అధికారులకు సూచించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 29 అర్జీలు వచ్చాయి. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కమిషనర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఇంచార్జీ ఎస్ఈ శేషసాయి, ఆర్ఓ జునైద్, ఎంఈ లీల ప్రసాద్, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

**వచ్చిన విన్నపాల్లో కొన్ని..**

1. వడ్డేగిరి కెవిఆర్ గార్డెన్ ప్రాంతాల్లో తమకు తాగునీటి సమస్య పరిష్కరించాలని స్థానికులు అబ్దుల్ సలాం, మహ్మద్ అహమ్మద్, మోహన్ తదితరులు పాల్గొన్నారు. ఇదే సమస్యను బొంగుల బజార్ నందు ఉందని ఎం.ధరణి, జి.నాగమ్మ, సరస్వతి, పద్మ ఫిర్యాదు చేశారు. 2. జొహరపురం ఇందిరమ్మ కాలనీ నందు డ్రైనేజీ కాలువ, వీధి దీపాలు వెలగడం లేదని స్థానికురాలు నజియ ఫిర్యాదు చేశారు. 3. శ్రీ సిద్ధివినాయక నగర్ నందు డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేదని స్థానికులు నసీర్ బాష, సుమ, లీల తదితరులు విన్నవించారు. 4. జొహరపురం హౌసింగ్ బోర్డు కాలనీ నందు పార్కు, వీధి దీపాల మరమ్మతులు చేపట్టాలని, పూడికతీత పనులను చేపట్టాలని స్థానికులు రంగస్వామి, ఈశ్వరయ్య, రాజేష్, తదితరులు విన్నవించారు. 5. జీవో నెంబర్ 5 ను సవరించాలని కోరుతూ సచివాలయ ఉద్యోగులు వినతిపత్రం



## పెంచికలపాడు విశ్వ భారతి హాస్పిటల్ నందు గల మానసిక ఆరోగ్య విభాగాన్ని తనిఖీ చేసిన న్యాయమూర్తి



**కర్నూలు పల్లె వెలుగు** ..జాతీయ, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి సోమవారం నాడు పెంచికలపాడు నందుగల విశ్వభారతి జనరల్ ఆసుపత్రిలోని మానసిక వికలాంగుల విభాగాన్ని తనిఖీ చేయడం జరిగింది. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలతో మానసిక వికలాంగుల సంక్షేమం కొరకు, వారికి న్యాయ సహాయం అందించడం కోసం %బూఖవీ% కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. అనంతరం వార్డు నందు గల మానసిక వికలాంగులను కలిసి వారితో మాట్లాడారు న్యాయపరమైన హక్కుల గురించి వారికి తెలియజేశారు. వికలాంగుల ఆరోగ్య మరియు సంరక్షణ గురించి అలాగే వారికి అందుతున్న ఆహార, వైద్య సదుపాయాల గురించి అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో విశ్వ భారతి హాస్పిటల్ డాక్టర్ మహేంద్ర కుమార్, డాక్టర్ శివ శంకర్ రెడ్డి సైక్రియాటిస్ట్, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.ట



## శ్రీశైలం దేవస్థానం శ్రీశైలం శ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామి వార్ల దేవస్థానం,

**23 పల్లె వెలుగు** శ్రీశైలం ఆలయ విభాగం-తేది.01.07.2025 నుండి ప్రతి మంగళ వారము నుండి శుక్రవారము వరకు మ.గం.1.45ల నుండి సా.గం.3.450 వరకు భక్తులందరికీ ఉచితముగా శ్రీ మల్లికార్జున స్వామి వారి స్పర్శ దర్శనం పునఃప్రారంభించుటకు ఉత్తర్వులు జారీ చేయడమైనది. పై సూచిక ద్వారా వచ్చిన భక్తుల యొక్క విజ్ఞప్తుల మేరకు, శ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామి వాళ్ల దర్శనార్థమై విచ్చేయు సాధారణ భక్తుల సౌకర్యార్థం ప్రతి మంగళవారము నుండి గుక్రవారము వరకు మ.గం.1.45 నుండి సా.గం. 3.45 వరకు అనగా రెండు గంటల పాటు భక్తులందరికీ గతములో కల్పించబడుచున్న "శ్రీ మల్లికార్జున స్వామి వారి ఉచిత స్పర్శదర్శనమును" తేది:01.07.2025 నుండి పుసఃప్రారంభించుటకు నిర?యించడమైనది. కాగా, ప్రతి మంగళవారము నుండి శుక్రవారము వరకు భక్తులకు కల్పించు ఉచిత స్పస్తు దర్శనమును దిగువ తెలుపబడిన రోజుల యందు మరియు అసుకోని విధముగా అత్యధిక సంఖ్యలో భక్తులు విచ్చేసిన సందఠమేులో సదరు ఉచిత స్పర్శదర్శనమును నిలుపుదం చేయవలసినదిగా సహాయ కార్యనిర్వహణాధికారి, ఆలయ విభాగము వారిని ఆదేశించడమైనది.



# పోడు భూములకు అక్కుపత్రాలు కల్పించాలి



**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు జూన్ 23 :** ములుగు జిల్లా కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పోడుభూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని ధర్నా చేసి అనంతరం కలెక్టర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందఠరేగా తుమ్మల వెంకట్ రెడ్డి తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా చేస్తున్న లింగాల గ్రామపంచాయతీ పరిధిలోని గిరిజనులు సుమారు 100 మంది కాస్త కబ్జాలో ఉన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం హరితహారం పేరుతో గిరిజన భూములు బలవంతంగా లాక్కొని మొక్కలు నాటినారు .ఈ భూములలో 10 మంది రైతులకు హక్కు పత్రాలు వచ్చినాయి హక్కు పత్రాలు వచ్చిన రైతులను కూడా ఫారెస్ట్ అధికారులు రానివ్వడం లేదు వెంటనే ఫారెస్ట్ అధికారులు సర్వే చేసిన భూములన్నిటికీ అక్కుపత్రాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేదా ఆ భూములలో వి ఎస్ ఎస్ ఆధ్వర్యంలో పండ్ల మొక్కలు పెట్టుకొనుటకు అనుమతియాలని అందుకు రైతులు సుముకుత వ్యక్తం చేయాలని కోరారు అనంతరం ఫారెస్ట్ డి ఎఫ్ ఓ గారిని కలిసి ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మోతిలాల్ ఆర్డిటిపిఓ, ఓకే సమ్మక్క ఎక్స్ సర్పంచ్ లింగాల ,ఊకే కృష?, సుమలత ,వసంత ,రాధ తదితర గిరిజన రైతులు పాల్గొన్నారు .

## ప్రైవేట్ విద్యా సంస్థలకు వత్తాసు విద్యాశాఖ అధికారుల వత్తాసు.




**మంత్రాలయం జూన్23 (పల్లె వెలుగు ప్రతినిధి)** అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక మంత్రాలయం ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా చేయడం జరిగింది. ఈధర్నాను ఉద్దేశించి ఏఐఎస్ఎఫ్ జిల్లాసహాయ కార్యదర్శి థామస్ మాట్లాడుతూ మండలంలో అనేక ప్రైవేటు పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తూ జీవో నెంబర్ ఒకటి విద్య హక్కు చట్టాన్ని కాలరాస్తూ పాఠశాలలో పుస్తకాలను వారి సొంతభవనాలలో అధిక రేట్లకు అమ్మి సొమ్ము చేసుకుంటున్న ప్రైవేట్ పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు అవసరమైన చర్యలు చేపట్టకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తూ ఉన్నారని, ఈవిషయంపై పలుసార్లు విద్యశాఖ అధికారులకు చెప్పినప్పటికీ ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. కొన్ని పాఠశాలలకు ఇప్పటికీ సొంతభవనాలు, ప్రహరీగోడలు లేకపోయినా వాటికి ప్రభుత్వ అనుమతులు ఎలా ఇస్తున్నారో ఇప్పటికీ అర్థం కావడం లేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి కనీసం మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థిని, విద్యార్థులను ఆదుకోవాలని నిర్లక్ష్యం వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలల పై చర్యలు తీసుకోవాలని థామస్ డిమాండ్ చేశారు. అనంతరం మంత్రాలయం మండల తాసిల్దార్ రమాదేవి మేడంకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈకార్యక్రమంలో ఆషిఫ్ మండల నాయకులు అరుణఆచారి, దివాకర్, భాష, వీరేష్, మోహన్, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాల ప్రిన్సిపల్ గా అపర్ణ

**అమరాపురం జూన్ 23:** మండల పరిధిలోని హలుకురు బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పద్మావతి హిందూపురం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల కు బదిలీపై వెళ్ళడం జరిగింది. గతంలో ఇదే స్థానం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల నందు ప్రిన్సిపల్ గా విధులు నిర్వహించిన ప్రిన్సిపాల్ అపర? ఇదే స్థలానికి వదిలిపోయి రావడం ఎంతో ఆనందంగా ఉందని ఆమె ఒకరకడంలో తెలిపారు.